2nd pages11.qxd 4/30/2025 8:25 PM Page 1

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు,
నిడదవోలు,
దేవరపల్లి మండలాలకు
విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 182 విశాఖపట్నం, 1 మే 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.5.00



## కంచిపీఠం ఉత్తరాధికారికి సన్యాస దీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- తమిళనాడులోని కంచి కామకోటి పీఠానికి ఉత్తరాధికారిగా ఎంపిక చేయబడిన దుడ్డు గణేష్‌కుమార్ శర్మ యొక్క సన్యాస దీక్షా కార్యక్రమం కంచిలోని మహాపీఠంలో ఘనంగా ఇదే సమయంలో విశాఖపట్నంలోని కంచిపీఠ విభాగం శంకమఠంలో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వందలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని హరహర శంకర జయజయ శంకర తన్వయత్వంతో శంకర స్తుతి చేశారు. అంటూ ఉత్తరాధికారి స్వస్థలం అమలాపురం సమీపంలోని కాట్రేనికోన గ్రామం. తండ్రి వేద పండితుడుగా అన్నవరం దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ కుమారుడు గణేష్ శర్మకు అన్ని విధాలా వేద విద్యను నేర్పించారు. సుమారు రెండు సంవత్సరాల పాటు ఉత్తరాధికారి కొరకు అన్వేషించిన పీఠం ప్రతినిధులు గణేష్కుమార్ శర్మను ఎంపిక చేసి కంచిపీఠంలో ప్రవేశపెట్టారు. అక్షయ తృతీయ సందర్భంగా గణేషశర్మ తల్లిదండ్రులు కంచి పీఠానికి వచ్చి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో తమ కుమారుడిని సన్యాస దీక్ష ద్వారా కంచి పీఠానికి సొంతం చేశారు.

## సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో

# అపశ్రుతి..

గోడకూలి ఏడుగురు భక్తులు మృతి






### మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకకు

## హాజరైన ప్రముఖులు

విజయవాడ, విశాఖ సమాచారమ్ : మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. కృష్ణా జిల్లా కంకిపాడు లోని ఆయానా కన్వెన్షన్ లో జరిగిన ఈ వివాహ మహోత్సవ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. రేవంత్ రెడ్డి రాకను పురస్కరించుకుని మంత్రి లోకేష్, ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి నారా లోకేష్ నూతన వధూవరులు నిహార్, శ్రీ సాయి నర్మదలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి


- మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి
- ఉన్నతాధికారులు, మంత్రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్
- క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశం
- గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం, క్షతగాత్రులకు రూ.3 లక్షల సాయం
- మృతుల కుటుంబాల్లో ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్న ముఖ్యమంత్రి

2 లో..



### జనాభా లెక్కలకు

## కేంద్రం గ్రీన్ సిగ్నల్




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం)లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. త్వరలోనే దేశ జనాభా లెక్కలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. జనాభా లెక్కలతోపాటే కులగణన కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు చేపట్టాలని కాంగ్రెస్ సహ పలు విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జనాభా లెక్కలు 2021 లోనే చేపట్టాల్సి ఉండగా.. కరోనా సంక్షోభం వలన వాయిదా వేశారు. అలాగే సిల్చార్-షిల్లాంగ్ కారిడార్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 166.8కి.మీ మేర రూ.22,864 కోట్లతో కారిడార్ నిర్మాణం ...(మిగతా 2లో)

### కేజీహెచ్ మార్చురీ నీ సందర్శించి,

## దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబీకులను పరామర్శించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం (విశాఖ సమాచారమ్): సింహాచలం చందనోత్సవంలో క్యూ లైన్‌లో ఉన్న వారిపై గోడ కూలి మృతి చెందిన 8 మందిని కేజీహెచ్ మార్చురీలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు సిపిఎం ఫోర్ లీడర్ గంగారాంతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మృతులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందడానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబీకులను మేయర్ పరామర్శించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంఘటన జరిగిన వెంటనే స్పందించి మంత్రులను, శాసన సభ్యులను, అధికారులను అప్రమతం చేసి సంఘటనా స్థలానికి పంపించారని తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకున్నామని, ముఖ్యమంత్రి స్పందించి చనిపోయిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగంతో పాటు ఎక్స్ గ్రేషియా ప్రకటించారని తెలిపారు. సంఘటనకు సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనాలు యథావిధిగా ...(మిగతా 2లో)

### బాధిత కుటుంబాలకు

## అండగా ఉంటాం

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం
హెూంమంత్రి అనిత




విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) సింహాచలంలో గోడ కూలిన సంఘటనపై ఏపీ హెూంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన అనంతరం హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యల్ని ఆమె ముమ్మరం చేశారు. బుధవారం తెల్లవారుజామున మృతదేహాల్ని వెలికి తీసేందుకు మంత్రే స్వయంగా రంగంలోకి దిగారు. అంతేకాకుండా సమన్వయం చేస్తూ సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ వచ్చారు. ఆమె కూడా జిల్లా యంత్రాంగంతో కలిసి పనుల్ని స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించడం, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించడం వంటివి చేసి, బాధిత కుటుంబ సభ్యుల్లో ఆమె భరోసా నింపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఆదేశాలతో ఎప్పటికప్పుడు పనుల్ని వేగవంతం చేశారు. సీఎం టెలికాన్ఫరెన్స్‌లోనూ ఈ ఘటనపై అనిత పూర్తి వివరాలు ...(మిగతా 2లో)

### పుల్వామా ఘటన తర్వాత తొలిసారి

### ప్రధాని అధ్యక్షతన

## ‘సూపర్ క్యాబినెట్’ భేటీ..



న్యూఢిల్లీ : పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఘటనకు భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో బుధవారం ప్రధాని నరేంద్రమోదీ పలు కీలక సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నారు. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకొనే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ ఈ రోజు రెండోసారి సమావేశమైంది. అనంతరం రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ జరిగింది. ఇక, ఈరోజు సాయంత్రం క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించనున్నారు.

**సూపర్ క్యాబినెట్..**

సీసీపీఏ అనేది అత్యంత శక్తివంతమైన గ్రూప్. దానిని ‘సూపర్ క్యాబినెట్’ అని కూడా పిలుస్తారు. 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో నాడు సీసీపీఏ భేటీ అయింది. ఆ తర్వాత ఈ క్యాబినెట్ కమిటీ మళ్లీ సమావేశం కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ వాహనంపై జరిగిన దాడిలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దానిపై దేశంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఈ దారుణ ఘటనపై ...(మిగతా 2లో)


### బాధ్యులపై

## చర్యలు తీసుకుంటాం

భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం (విశాఖ సమాచారమ్) : సింహాచలం కొండపై గోడ కూలి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఘటనా స్థలంలో.. అలాగే కేజీహెచ్ వద్ద బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రతినిధులను, ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారన్నారు. సహాయ చర్యలు వేగవంతం చేశామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందిస్తున్నామని వెల్లడించారు. గోడ ఇటీవల కాలంలో నిర్మించి నదిగా అర్థమవుతుందని, భారీవర్షం వల్ల పడిపోయినట్టుగా తెలుస్తుందన్నారు. నిర్దిష్ట కారణాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించిందని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం ...(మిగతా 2లో)



## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా అలోక్ జోషి

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది. అలాగే ‘రా’ మాజీ చీఫ్ అలోక్ జోషిని ఆ బోర్డు చైర్మన్‌గా నియమించింది. ఈ ఘటన వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ అధికారులు ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, అడ్మిరల్ మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ బి.వెంకటేశ్ వర్మ సభ్యులుగా ఉన్నారు. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ భేటీలో భాగంగా ...(మిగతా 2లో)

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఛైర్మన్‌గా అలోక్ జోషి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి.

ఇదిలా ఉంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనపై నిర్ణయం భద్రతా బలగాలదే అని నిన్న జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధాని మోదీ స్వేచ్ఛ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని మట్టి కరిపించాలన్నది జాతీయ సంకల్పమని, దీనిని నెరవేర్చేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నామని అన్నారు. అలాగే ఈ రోజు వరుస భేటీలకు అధ్యక్షత వహించడం చూస్తుంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# పుల్వామా ఘటన తర్వాత తొలిసారి ప్రధాని అధ్యక్షతన 'సూపర్ క్యాబినెట్' భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీకార చర్యలు, పరిస్థితిని సమీక్షించేందుకు ఆనాడు సీసీపీఏ సమావేశమైంది. ఆ సమావేశంలోనే పాకిస్థాన్‌కు ఉన్న 'అత్యంత అనుకూల దేశం' వాణిజ్య హెూదాను రద్దు చేయాలని భారత్ నిర్ణయించింది. ఆ ఏడాదిలో కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 26న భారత వైమానిక దళం బాలాకోట్‌లోని ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడి చేసి, దాయాదికి గట్టి సమాధానం ఇచ్చింది. అత్యంత కీలక సందర్భాల్లో మాత్రమే సీసీపీఏ సమావేశం అవుతుంది. దేశంలోని ముఖ్యమైన రాజకీయ, ఆర్థిక విషయాలను సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయ చిక్కులు కలిగి ఉన్న ఆర్థిక విధానాలు, అంతర్గత భద్రతా సమస్యలపై చర్చలు, నిర్ణయాలు ఉంటాయి. వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయానికి సహాయపడుతుంది. దేశ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్న అంశాలను ఈ భేటీలో చర్చిస్తారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హెూంమంత్రి అమిత్‌షా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నట్లు తెలుస్తోంది.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)



తెలియజేశారు. సింహాచలం చందనోత్సవం బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హెూంమంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. చందనోత్సవంలో గోడ కూలిన దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాల్ని బుధవారం హెూంమంత్రి పరామర్శించారు. ఉదయం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దే ఉండి మృతుల కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఎట్టకేలకు మృతుల కుటుంబాల అంగీకారం మేరకు పోస్టుమార్టం జరిగేలా మార్గం సుగమం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనకు సంబంధించి మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్ట పరిహారం, ఒకరికి ప్రభుత్వం తరపున ఉద్యోగం ఇప్పిస్తామని ప్రకటించారు.వాస్తవానికి ఈ పరిహారం బుధవారమే చెల్లించేవారమని, అయితే జిల్లా కలెక్టర్, దేవదాయశాఖ కమిషనర్ చందనోత్సవం పనుల్లో తీరికలేకుండా నిమగ్నం కారణంగా వీలు కాలేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. చందనోత్సవంలో అధికార యంత్రాంగంతో కలిసి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటికే ముగ్గురితో త్రిసభ్య కమిటీ వేశామని, కమిటీ నివేదిక వచ్చాక ప్రమాదానికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. అదే విధంగా మృతదేహాల్ని తరలించేందుకు మహా ప్రస్థానం వాహనాల ఏర్పాట్లను ప్రభుత్వమే పర్యవేక్షిస్తోందన్నారు.

# కేజీహెచ్ మార్చురీ నీ సందర్శించి, దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబీకులను పరామర్శించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయని మేయర్ తెలిపారు. కొంతమంది నాయకులు కూటమి ప్రభుత్వపై విమర్శలు చేస్తున్నారని ఇది విమర్శలకు సమయం కాదని అందరూ కలిసి మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.

# జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



(మొదటి పేజీ తరువాయి)

చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అలాగే చెరుకు పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.355 ఎఫ్ఆర్‌పీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అసోం-మేఘాలయ మధ్య కొత్త హైవే నిర్మాణానికి కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో అపశ్రుతి

**సింహాచలం:** విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హెూంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

### మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమా మహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందినవారు.

### మృతుల వివరాలు..

పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా

గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్‌బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం

పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం

పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం

పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం

### భారీగా తరలివచ్చిన భక్తులు

వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు.

# సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి



**అమరావతి (విశాఖ సమాచారమ్ ) :** సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోడకూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలిరాగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి క్యూలైన్‌లో గోడ కూలి భక్తులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలైన వారికి అత్యవసర వైద్యసేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు జిల్లా అధికారులు, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అలాగే, గాయపడిన వారికి రూ.3 లక్షల సాయం ఇవ్వాలని నిర్ణయించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు, గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులు భయాందోళనలు చెందకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి సింహాచలం కొండపై జరుగుతున్న నిర్మాణపు పనుల నాణ్యతను గంటా పరిశీలించారు. గోడ కూలిన ప్రాంతాన్ని చూశారు. స్థానిక కార్పొరేటర్ పి.వి. నరసింహం తదితరులు వెంట ఉన్నారు. అనంతరం కేజీహెచ్ దగ్గర మృతుల కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుల్లో నలుగురు భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం, మధురవాడకు చెందిన వారన్న విషయం తెలిసిందే.



# ఆ నీళ్లు పాక్‌కు వెళ్తాయి.. మాకివ్వండి : పంజాబ్‌ను అభ్యర్థించిన హరియాణా

**పంజాబ్ :** పంజాబ్ వద్ద భాక్రా రిజర్వాయర్‌లో అదనంగా మిగిలిపోయిన తాగునీరు తమకు ఇవ్వాలని హరియాణా అభ్యర్థించింది. లేకపోతే.. ఆ నీరు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం లేదని పేర్కొంది. భారత్ సింధూ జలాల ఒప్పందం నిలిపివేత నేపథ్యంలో హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ప్రకటన విడుదల చేశారు. సింధూ జలాల ఒప్పందం పరిధిలోని అతిపెద్ద ఆనకట్టల్లో ఇది కూడా ఒకటి కావడం విశేషం. "జూన్ నాటికి భాక్రా నంగల్ ఆనకట్టను ఖాళీ చేయడం అవసరం. అప్పుడే వర్షాకాలంలో నదీ జలాలను నిల్వ చేసుకోవచ్చు. రిజర్వాయర్‌లో అప్పుడు నీరు లేకపోతే.. అదనపు జలాలు హరి-కె-పట్టాన్ నుంచి పాకిస్థాన్‌లోకి వెళ్లిపోతాయి. అది అటు పంజాబ్.. ఇటు హరియాణాకు ఉపయోగపడదు. దిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ



అధికారంలో ఉన్నన్నాళ్లు నీటి విడుదలకు పంజాబ్ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరాలు లేవు. ప్రస్తుతం అక్కడ ఆప్ ప్రభుత్వం లేదు. అలాంటి సమయంలో దిల్లీ ప్రజలను శిక్షించేలా అలాంటి ప్రకటనలు ఎందుకు చేస్తున్నారు. అసలు హరియాణాకు రావాల్సిన వాటా జలాలే అందుబాటులోకి రాలేదు. గత నెల భాక్రా బేస్ మేనేజ్‌మెంట్ బోర్డ్ విడుదల చేసిన నీటిలో పంజాబ్, రాజస్థాన్, దిల్లీకి పోగా హరియాణాకు మిగిలింది కేవలం 6,800 క్యూసెక్కులు మాత్రమే. ఇక న్యాయంగా హరియాణాకు రావాల్సిన వాటా ఇచ్చినా.. అది భాక్రా ప్రాజెక్టులో నిల్వ ఉండే నీటిలో 0.0001 శాతానికి సమానం" అని నాయబ్ సింగ్ సైనీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చీనాబ్, జీలమ్ సహా ఇతర నదుల నీటిని ఉత్తరాది రాష్ట్రాల వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు మళ్లించాలని సైనీ కోరారు. ప్రస్తుతం భాక్రానంగల్ ప్రాజెక్టు పంజాబ్, హరియాణా, రాజస్థాన్ నీటి అవసరాలను తీరుస్తోంది.

# కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ :** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ)ను సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. నేడు జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే.భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. నేడు భద్రతపై కేబినెట్ కమిటీ), అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ ) భేటీ జరిగింది.

# సింహాచలం ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి..

## బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటన



**న్యూఢిల్లీ :** ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి (PMNRF) నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున అందజేయనున్నట్లు వెల్లడించారు. అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. స్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు తరలివచ్చిన రాత్రి భక్తులు అక్కడే బస చేశారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న భక్తులపై గోడ కూలింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు.

# అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

### - మే2న మోడీ పర్యటకు భారీగా ఏర్పాట్లు - మరోమారు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**అమరావతి (విశాఖ సమాచారమ్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పట్లు చేశారు. రోడ్ షోతో పాటు- బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు- చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను బుధవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు- పూర్తవుతాయని తెలిపారు. రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు- తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు- ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు- చేస్తున్నారని తెలిపారు. 6500 - 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. ప్రొటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నోడల్ అఫిసర్ వీర పాండ్యన్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. ఆహారం..మంచినీరు అన్ని బస్సు ల్లో అందిస్తామని తెలిపారు. సభా ప్రాంగణం లోకి వాటర్ బాటిల్ అనుమతించరని.. కేవలం సెల్ ఫోన్ ఒక్కటే అనుమతిస్తారని చెప్పారు. సభ జరిగే ప్రాంతంలో మంచి నీరు అందిస్తారని.. బాటిళ్లు తీసుకు రాకూడదని తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని వీర పాండ్యన్ వెల్లడించారు. కాగా.. ప్రధాని మోదీ అమరావతి సభకు వచ్చేవారి కోసం ఇప్పటికే అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సభకు చేరుకునేందుకు ఆరు మార్గాలను ఏర్పాటు- చేశారు. ఉమ్మడి కృష్ణా- గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల నుంచి సభకు వచ్చేవారి కోసం 2400 బస్సుల ఏర్పాటు- చేశారు. ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కరకట్ట మీదగా సభా ప్రాంగణం వరకు వీఐపీ మార్గం కల్పించారు.వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు- చేశారు. సభకు హాజరయ్యే వారికి, వీఐపీల కోసం వేరువేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## మంగళాపురం ఆయకట్టును పరిశీలించిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** మండలంలోని మంగళాపురం ఆయకట్టును విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారీ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈ ఆయకట్ట చుట్టుపక్కల ఏడు గ్రామాల రైతులు కు జీవనాధారం అని గుర్తించి, అక్కడ మిగిలిన కాంక్రీట్ పని కోసం ట్రస్ట్ నుండి నాలుగు లక్షలు రూపాయలు మంజూరు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమం లో డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ సీరంరెడ్డి సూర్యనారాయణ, దాడి పవన్ కుమార్, విజయరామరాజుపేట, మంగళాపురం, డి. సురవరం, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారీ ఆనంద్ కుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా

టెండరు నెం. 30255428, తేదీ: 23.04.2025

పని పేరు: 5 వాట్స్ VHF డిజిటల్ వాకే టాకీ సెట్ కీప్యాడ్ లేకుండా మరియు డిస్ప్లే లేకుండా స్పెసిఫికేషన్ నెం. RDSO/SPN/TC/107/2018 VER.2.0 లేదా తాజా ప్రకారం SL. No. 2.3 (B) ప్రతిసెట్ కలిగి ఉండాల్సినవి. (1) ఒక (1) నెంబరు VHF సెట్ కాంపాటిబుల్ బ్యాటరీ+ బ్యాటరీ ఛార్జర్+ ఏంటెనా+తగిన బెల్ట్ క్లిప్‌తో కంప్లీట్‌గా బాక్సు ప్యాకింగ్‌లో ఉండాలి. (2) ఒక (1) నెంబరు స్పేర్లు బ్యాటరీ కాంపిటబుల్ VHF సెట్‌నకు స్పెసిఫికేషన్ నెం. RDSO/SPN/TC/107/2018 VER (2.0) లేదా తాజా ప్రకారం, సూచన (1): బ్యాటరీ రకం L I-ION అయి ఉండాలి అనుబంధం-I నందు జతపరచినపై RDSO స్పెసిఫికేషన్ పేరా 10 యొక్క ఇతర కావలసినవి. సూచన 2: OEMలు పూర్తి వారంటీ కాలం రేడియోసెట్ సప్లయి తేదీ నుండి 5 సంవత్సరాలు ఉండాలి మరియు బ్యాటరీ, బ్యాటరీ ఛార్జర్ మరియు ఏంటెనా కొరకు కనీసం 1 సంవత్సరం ఉండాలి. తయారీ/మోడల్: మోటోరోల XIR P6600I లేదా అటువంటిది. (వారంటీ కాలం: డెలివరీ తేదీ తర్వాత 60 నెలలు). తనిఖీ చేయు వారు: TPI ఏజన్సీ, పరిమాణం: 1258 సెట్లు.

సూచన: మెటీరియల్‌ను 60 రోజులలోగా సప్లయి చేయాలి.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 23.05.2025న 1500 గంటలు.

పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు

PR-76/Q/25-26


## సంతోషిమాత ఆలయ ప్రారంభోత్సవం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):-** విశాఖ తూర్పు,12వ వార్డు, లీలాసుందరయ్యానగర్ లో కీ, శే,లు, అట్టాడభగవాన్ దాసు, కుమారులు,అట్టాడ సూర్య భగవాన్, ఉష దంపతులు నిర్మించిన శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా విశాఖ తూర్పు శాసన సభ్యులు, వెలగపూడి రామకృష్ణ బాబు తనయుడు, వెలగపూడి ప్రతాప్ రుద్ర హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించి రి,ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, ఉపాధ్యక్షులు, కొత్తలి గోపాల్, పందిరి నర్సింగ్,గడిపాము రవికుమార్, రాపర్తి గణపతి, తిమోతి, బసవ దేముళ్ళు, ఇల్లాలక్ష్మి, బండారు శంకరరావు, గోపి గోపల్లి రామకృష్ణ,ఈశ్వరరావు, రావి శ్రీను, కుమార్ మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):-** బుధవారం సింహాచలం లో చందనోత్సవం సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు సింహాద్రి అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. స్వామివారి దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ స్వామి చల్లని కరుణ కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి దర్శన భాగ్యం కలగడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మోహన్ రావు సేవలు శ్లాఘనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ప్రభుత్వ ఉద్యోగి విజయవంతంగా విధినిర్వహణ సాగించాలంటే వృత్తి పట్ల నిబద్ధత సమయస్ఫూర్తి కలిగి ఉండాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్ చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గల మత్స్యశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పొడుగు మోహన్ రావు పదవీ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ రావు ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరు మన్నులు అందుకొని నేడు ఉద్యోగ విరమణ చేస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన్ రావు సేవలను కొనియాడారు అనంతరం మోహన్ రావు దంపతులను కార్యాలయ అధికారి,సిబ్బంది కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ అధికారులు తోటి ఉద్యోగుల సహకారంతోనే 33 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలను సాఫీగా నిర్వర్తించగలిగానని తన అనుభవాలను తెలియ చేశారు, కార్యక్రమంలో అనకాపల్లి మత్స్య శాఖ కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## దర్జీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకానికి 10 గ్రామాలు గుర్తింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** దర్జీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా అనకాపల్లి జిల్లాలో ఆరు మండలాలు 10 గ్రామాలు గుర్తించబడినవని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పథకం అమలుపై డి ఆర్ ఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు మాట్లాడుతూ గిరిజనుల యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం, 17 శాఖల నందు గల అంతరాలను గుర్తించి ఆయా గ్రామాలలో మౌలిక సదుపాయాలను సంతృప్తి స్థాయిలో కల్పించడం, గిరిజనులను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈరోజు జిల్లా స్థాయి కమిటీ మరియు మండల స్థాయి కమిటీలు జిల్లా కలెక్టర్ గారి ద్వారా ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. ఈ పథకమునందు జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గాను మిగిలిన 17 శాఖల అధికారులు మెంబర్లు గాను ఉంటారని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారి చైర్మన్ గాను మరియు ఇతర మండల స్థాయి అధికారులు మెంబర్లుగా ఉంటారని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గ్రామాల యొక్క అవసరాలను (రోడ్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు, విద్యుదీకరణ, సోలార్ విద్యుత్, అంగన్వాడి కేంద్రాలు , హాస్టల్స్ నిర్మాణం మొదలైనవి) మరియు గిరిజనుల యొక్క వ్యక్తిగత అవసరాలను (ఆధార్ , ఆయుష్మాన్ నమోదు, ఎల్పిజి సిలిండర్ సదుపాయం, వ్యక్తిగత గృహాలు మొదలైనవి) గుర్తించి వాటిపై నివేదిక తయారుచేసి తగిన అనుమతులు తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

ఈ పథకం క్రింద నాతవరం మండలంలో సరుగుడు, రావికమతం మండలంలో చీమలపాడు, కొట్నాబిల్లి, మాడుగుల మండలంలో శంకరం, తాటిపర్తి, చీడికాడ మండలంలో కోనాం, దేవరాపల్లి మండలంలో వాలబు, సమ్మెట, చింతలపూడి, నక్కపల్లి మండలంలో చీడిక గ్రామాలను గుర్తించినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డుమా పీడీ పూర్ణిమ దేవి, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి శచిదేవి, ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి రాజేశ్వరి, డి ఎల్ డి ఓ మంజులవాని, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, నీటిపారుదల, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రానికి థాంక్స్.. రాహుల్ విజన్ సాకారం కాబోతోంది: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. "రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైంది" అన్నారు.

**ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం: మహేశ్ కుమార్ గౌడ్**

కుల గణనపై కేంద్రం నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనగణనతో పాటు కులగణన నిర్వహిస్తామనడం హర్షించదగిన అంశమని పేర్కొన్నారు. రాహుల్ ఆలోచన మేరకు రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టామన్న ఆయన.. కేంద్రం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడితో కులగణనకు ఒప్పుకొందన్నారు.

## హెచ్‌ఎం పై పోలీస్ చర్యలు హర్షనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రత్యేక తరగతుల పేరిట మత ప్రచారం చేస్తున్న ఎలమంచిలి పెద్దపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న వనం బాల ప్రభు కుమార్ ను విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం హర్షనీయమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి డి నాయుడు అన్నారు. ఇటువంటి సంఘటనలు ఏ ప్రాంతంలో జరిగిన తెలియజేయండి.మోసపూరిత చర్యలతో హిందూ పిల్లల మనోభావాలను దెబ్బతీస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు లను కోరారు ఆయనతోపాటు అనకాపల్లి జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ఆరేపల్లి సాయి ప్రదీప్, సహకార దర్శి నాగబాబు, ప్రాంత ప్రతినిధి శ్రీ కాళహస్తి పోలీసుల చర్యలను హర్షించారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచార ర్యాలీ




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా చాలా శుభప్రదమైన ముహూర్తం అని దేశవ్యాప్తంగా చాలా ప్రదేశాల్లో సామూహిక వివాహాలు జరుగుతుంటాయి. ఈ దిశలో బాలవిహాలు కూడా జరగడానికి ఎక్కువగా ఆస్కారం ఉండవచ్చు అనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంగా ఉన్న ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అనేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో విజయనగరం జిల్లాలో యూత్ క్లబ్ బెజ్జిపురం ఎన్జీవో ఆధ్వర్యంలో బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమం ద్వారా వివిధ ప్రదేశాలలో దేవాలయాలు, మసీదులు, చర్చిలు మొదలైన ప్రదేశాలలో గ్రామస్తులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మత పెద్దలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారితో మరియు మత పెద్దలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విజయనగరం జిల్లా యూత్ క్లబ్ బెజ్జిపురం డైరెక్టర్ ఎం ప్రసాద్ రావు గారు మరియు బాలల సంరక్షణ విభాగ సిబ్బంది దేవాలయ అర్చకులు చర్చి పాస్టర్స్ గ్రామస్తులు గ్రామ సచివాలయ సిబ్బంది మహిళా సంరక్షణ కార్యదర్శిలు అంగన్వాడి వర్కర్స్ మల్లైన వాళ్లు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం జరిగింది

## ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది

**- జీవీఎంసీ అదనపు కమిషనర్ బి.వి.రమణమూర్తి**




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఉద్యోగికి తప్పనిసరని, ఉద్యోగ విరమణ శేష జీవితానికి పునాది లాంటిదని జీవీఎంసీ అదనపు కమిషనర్ బి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీలో వివిధ హోదాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఏడుగురు జీవీఎంసీ ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, డిపిఓ ఫణి రామ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజతో కలిసి ఆయన సన్మానించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ బి.వి. రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన వారు జివిఎంసిలో సుదీర్ఘకాలం ప్రజల కొరకు ఎన్నో సేవలు అందించారని, రోజులో తన కుటుంబం కంటే తమ సంస్థ కొరకు అంకితమై సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని వారి విధుల నిర్వహణను కొనియాడారు. పదవి విరమణ పొందిన తర్వాత ప్రతి ఒక్కరూ ఖాళీగా ఉండకుండా తమ ఆరోగ్యం కొరకు ఏదో పని కల్పించుకోవాలని సూచించారు.

అనంతరం అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి జీవీఎంసీ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఉదయం నుండి రాత్రి వరకు రోడ్లపై, కార్యాలయాలలో పనిచేసి ప్రజలకు అనేక సేవలు అందించారని అటువంటి ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారిని సగౌరవంగా జివిఎంసి గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. అలాగే మన కింద పని చేసే వారికి మీ సూచనలు సలహాలు అందించాలన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు 65 లక్షల 47 వేల 310 రూపాయల ప్రావిడెంట్ ను అందించారు.

ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఏపిడబ్ల్యూఈఎంఎస్ మరియు జేమ్స్ జనరల్ సెక్రెటరీ ఏ అప్పలరాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పదవి విరమణ పొందిన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఇంట్లోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు వైద్య విద్యార్థులు సహా ఆరుగురి మృతి



**కోవూరు:** నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఆరుగురు మృతిచెందారు. పొతిరెడ్డిపాలెం వద్ద ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకట రమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. బుచ్చిరెడ్డి పాలెంలో స్నేహితుడి అక్క నిశ్చితార్థానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. దీంతో స్థానికులు పోలీసులు, 108 వాహనానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

నెల్లూరులో చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతులను జీవన్, విఘ్నేష్, నరేశ్, అభిసాయి, అభిషేక్‌గా గుర్తించారు. మరో విద్యార్థి మౌనిత్ రెడ్డి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వీరంతా నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సెకండ్ ఇయర్ చదువుతున్నట్లు సమాచారం.

## సూర్యారావుకు పద్మ పురస్కారానికి కృషి



**ద్రాక్షారామ:** వెల్ల కామెర్లు మందు సృష్టికర్త గుండుబోగుల సూర్యారావుకు పద్మ అవార్డు అందించడానికి ఖచ్చితంగా తనవంతు ప్రయత్నం చేస్తానని కేంద్ర భారీపరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. వెల్ల కామెర్లు వైద్య నిలయం ఏర్పాటై వందేళ్లు దాటిన సందర్భంగా సూర్యారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం వెల్ల గ్రామంలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ వందేళ్లక్రితం ఇంగ్లీషు మందులు అందుబాటులో లేని సమయంలో కామెర్లుకు ఏకైక మార్గంగా వెల్ల గ్రామం నిలిచిందన్నారు. ఈ రోజుల్లో వైద్య సదుపాయాలు ఎన్ని వచ్చినా ఇప్పటికీ వెల్ల ప్రాచుర్యం తగ్గలేదన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ వందేళ్ల నుంచి ప్రకృతి ఆధారంగా వైద్యం చేసి వేలాది మంది ప్రాణాలు కాపాడిన గుండుబోగులు సూర్యారావుకు పద్మ అవార్డు ఇవ్వాలని సభాముఖంగా కేంద్రమంత్రిని కోరారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వందేళ్లక్రితం పావలాకు మందు పంపిణీ చేసినా ఇప్పటికీ కేవలం రూ.10లకే అందజేస్తున్నారని కొనియాడారు. వెల్ల గ్రామం ద్వారా రామచంద్రపురం మండలానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా వెల్ల కామెర్లు మందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్, ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ రోస్టర్ పాయింట్లు ఇవే



**అనకాపల్లి:** ఉమ్మడి విశాఖ జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా 1,139 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ఇందులో గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో 400, ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు పాఠశాలల్లో 625, పురపాలక స్కూళ్లలో 109 ఖాళీల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. ఏజెన్సీ పోస్టులను సింహభాగం ఎస్టీ అభ్యర్థులతోనే భర్తీ చేస్తారు. మైదాన ప్రాంతానికి సంబంధించిన పోస్టులకు సంబంధించి రిజర్వేషన్ల వారీగా నియమించేందుకు రోస్టర్ పాయింట్లను సిద్ధం చేశారు. కులాలు వారీగా సబ్జెక్టు టీచర్లు, ఎస్‌జీటీల పోస్టుల నియామకం ఉంటుంది. అందులో మహిళలకు, దివ్యాంగులకు కొన్ని పోస్టులను కేటాయించారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి రావడంతో ఈసారి ఎస్సీ పోస్టులను మూడు కేటగిరీలుగా విభజించి ఆయా ఉప కులాల అభ్యర్థులను ఉపాధ్యాయ కొలువుల్లోకి తీసుకోనున్నారు.

దివ్యాంగుల విభాగంలో కేటగిరీల వారీగా వీహెచ్- 6, హెచ్‌హెచ్-4, ఓహెచ్-6, ఎండీ-7 ఇలా మొత్తం 23 పోస్టులు భర్తీ చేయనున్నారు.

మాజీ సైనికుల కోటాలో 7, స్పోర్ట్స్ కోటాలో 19 పోస్టుల్లో అభ్యర్థులను నియమించనున్నారు.

పై పోస్టుల్లో జిల్లా, మండల పరిషత్తు పాఠశాలల్లో 138, మున్సిపల్ స్కూళ్లలో 28 పోస్టులను కులాలవారీగా మహిళలకు కేటాయించారు.

మొత్తం 734 పోస్టుల్లో ఓపెన్ కేటగిరిలో 138 పోస్టులను భర్తీచేస్తారు. వీటికి ఏ ప్రాంతం అభ్యర్థులైనా పోటీపడవచ్చు. మిగతా 596 పోస్టుల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన అభ్యర్థులనే నియమిస్తారు.

2nd pages11.qxd 4/30/2025 8:25 PM Page 4



విశాఖ సమాచారమ్

గురువారం 1-5-2025

## ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వాల చర్యలు ఏవీ?

సమాజ పురోభివృద్ధికి విద్య ఒక ముఖ్యమైన సాధనం. విద్య వ్యక్తుల అంతరాల్లో దాగి వున్న నైపుణ్య, సామర్థ్యాలను వెలికి తీసి దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి దోహదం చేస్తుంది. "ప్రపంచాన్ని మార్చడానికి విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం" అని నెల్సన్ మండేలా అంటారు. మరి అంతటి శక్తివంతమైన ఆయుధం నేడు మన దేశంలో ప్రైవేట్, కార్పొరేట్ శక్తుల వ్యాపారీకరణ, వాణిజ్యీకరణ దాహానికి బలై విలవిల్లాడుతోంది.

ప్రపంచంలోని అభివృద్ధి చెందిన అమెరికా, చైనా, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల్లోని విద్యారంగం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో (దాదాపు 85% పైనే) ఉంటే, అభివృద్ధి చెందుతున్న మన దేశంలో మాత్రం ప్రభుత్వం విద్యారంగం నుండి వెనక్కి తగ్గుతూ ఉండటం వల్ల విద్య ప్రైవేట్, కార్పొరేట్ ఆధీనంలోకి వెళ్ళిపోయింది. దేశంలో 2003 నాటికి 83.5% పైగా ప్రభుత్వ విద్యా సంస్థలు ఉంటే నేడు 85%నికి పైగా ప్రైవేట్ రంగంలోకి వెళ్ళినట్లు ఒక అంచనా. అంటే విద్యారంగం నుంచి ప్రభుత్వాలు ఎంత వేగంగా తప్పుకుంటున్నాయో కదా!

భారత రాజ్యాంగంలోని 21ఎ అధికరణం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలని పేర్కొంది. కానీ ఈ నిబంధనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ఏ ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థ అసలు ఈ అధికారణ ఊసే ఎత్తవు. విద్యతో వ్యాపారం చేయడమే ధ్యేయం తప్పితే కొంచెం కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించడం లేదు. ఈ చర్యల వలన ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నాయి. ఫలితంగా సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు.

పుట్టగొడుగుల్లా ప్రైవేటు విద్యాసంస్థలు రోజు రోజుకి పుట్టుకొస్తున్నాయి.

గత కొన్ని దశాబ్దాలుగా ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చల విడిగా, పుట్టగొడుగుల్లా వెలిసి విద్యా వ్యాపారానికి తెర లేపాయి.. నాణ్యమైన విద్య అంటే కేవలం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాత్రమే ఉంటుందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో అది దొరకదనే భావనని ప్రజల్లోకి చొప్పించాయి. దానితో తమ దోపిడీకి అడ్డూ అదుపును తొలగించుకున్నాయి ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు.. అందుకు ప్రభుత్వాల పరోక్ష సహకారం కూడా దండిగానే ఉంటుంది. ప్రభుత్వ విద్యాసంస్థలేమో అరకొర వసతులతో, ఉపాధ్యాయుల కొరతతో, కనీసం మౌలిక వసతులకు నోచుకోలేక విద్యార్థులు ఈ వైపు చూడాలంటేనే భయపడేటట్లు ఉంటే, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు మాత్రం రంగుల ప్రపంచాన్ని కళ్ళ ముందు ఉంచి, టెక్నో, ఈ టెక్నో వంటి బ్రాండ్ల పేరుతో అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తున్నాయి. అదే స్థాయిలో ఫీజులను విపరీతంగా పెంచి, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యా వ్యాపారీకరణను అరికట్టడానికి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ అనేది చాలా ముఖ్యమైన అంశం. ఒకే రకమైన తరగతికి ఒక్కో విద్యాసంస్థ ఒక్కో రకమైన ఫీజును వసూలు చేయడమేంటనే కనీస ప్రశ్న ఉత్పన్నం అవ్వడం లేదు? ప్రభుత్వాలు ఎందుకు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 25% సీట్లను ఆర్థికంగా, సామాజికంగా వెనుక బడిన కుటుంబాల పిల్లలకు ఉచితంగా కేటాయించాలని చెప్తున్నా, ఏ ఒక్క విద్యా సంస్థా అమలు చేయడం లేదు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ అనేది విద్యా వ్యవస్థలో సమతుల్యత, న్యాయం, సమానత్వాన్ని సాధించడానికి ఒక ముఖ్యమైన దశ. ఇది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడమే కాకుండా విద్యా వాణిజ్యీకరణను నిరోధిస్తుంది. యాజమాన్యాల దృక్పథం నుండి కాక విద్యార్థుల తల్లిదండ్రుల కోణం నుండి, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని ఫీజులను ఖరారు చేయాలి. పేద, అణగారిన వర్గాల పిల్లలకు 25% సీట్లను ఉచితంగా కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించి, సరైన టీచింగ్ ఫ్యాకల్టీని నియమించాలి. ప్రభుత్వం విద్య అభివృద్ధికి బడ్జెట్ పెంచి, సౌకర్యాలు కల్పించాలి. ఈ చర్యలతో ప్రభుత్వ విద్యారంగం మంచి ఫలితాలు సాధిస్తూ ఉంటే ప్రైవేటు విద్యాసంస్థల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల చూపు ప్రభుత్వ విద్యాసంస్థల వైపు మరలే అవకాశం ఉంది.

### పంచాంగం

గురువారం 1-5-2025

శ్రీ విశ్వావసు నామ సంవత్సరము

ఉత్తరాణాయణం, వసంత రుతువు

వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. చవితి ప. 11.24 |
| నక్షత్రం | : మృగశిర ప. 2.21 |
| వర్జ్యం | : రా. 10.16 ల 11.47 |

### మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# డీమార్ట్ డిస్కౌంట్ల మర్మం.. తక్కువ ధరలకు నిత్యావసరాలు ఎలా అందిస్తోంది..?

అత్యంత తక్కువ ధరలకు నిత్యావసరాలు మరియు ఇతర వస్తువులను విక్రయించే సంస్థల్లో డీమార్ట్ ముందువరుసలో ఉంటుంది. భారీ డిస్కౌంట్లకు పేరుగాంచిన ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 400కు పైగా స్టోర్లు ఉన్నాయి. మిగతా రిటైల్ సంస్థల కంటే డీమార్ట్ తక్కువ ధరలకు వస్తువులు అందించడం ద్వారా వినియోగదారులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇంతకీ, డీమార్ట్ ఈ స్థాయిలో డిస్కౌంట్లు ఇవ్వడానికి వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో తెలుసా?

**విజయవంతమైన వ్యాపారవేత్త ధమానీ వ్యూహం**

స్టాక్ మార్కెట్‌లో విజయవంతమైన పెట్టుబడిదారుడిగా రాధాకిషన్ ధమానీ సుపరిచితులు. ఆయన స్థాపించిన డీమార్ట్ కూడా అదే స్థాయిలో విజయవంతంగా కొనసాగుతోంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ సుపరిచితమైన పేరు డీమార్ట్. వారాంతాల్లో డీమార్ట్ స్టోర్లు జనంతో కిక్కిరిసిపోతుంటాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, డీమార్ట్ సాధారణంగా జనసాంద్రత తక్కువగా ఉండే ప్రాంతాల్లో తమ స్టోర్లను ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల ఆ ప్రాంతాల్లో భూముల ధరలు మరియు అద్దెలు సహజంగానే




పెరుగుతాయి. ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన డీమార్ట్ ఇప్పుడు టైర్-2 నగరాలకు కూడా విస్తరించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా డీమార్ట్‌కు 415 స్టోర్లు ఉన్నాయి.

**సొంత స్థలాలే విజయానికి మూలం**

డీమార్ట్ తక్కువ ధరలకు వస్తువులు విక్రయించడానికి ప్రత్యేక గుర్తింపు పొందింది. అయితే, ఇంత భారీ స్థాయిలో డిస్కౌంట్లు ఇవ్వడం వెనుక రాధాకిషన్ ధమానీ ప్రత్యేకమైన వ్యాపార వ్యూహం ఉంది. డీమార్ట్ ఎక్కడా కూడా అద్దె స్థలంలో స్టోర్లను తెరవకపోవడమే దీనికి ప్రధాన కారణం. సొంత స్థలాల్లో స్టోర్లు ఉండటం వల్ల నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. అద్దె చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో, డీమార్ట్ తమ ఖర్చులలో 5-7 శాతం వరకు ఆదా చేస్తుంది. ఈ ఆదా చేసిన మొత్తాన్ని డిస్కౌంట్ల రూపంలో వినియోగదారులకు అందిస్తుంది.

అంతేకాకుండా, డీమార్ట్ ఎల్లప్పుడూ కొత్త స్టాక్‌ను అందుబాటులో ఉంచడానికి ప్రాధాన్యత ఇస్తుంది. 30 రోజుల్లో సరుకులను విక్రయించి, కొత్త వస్తువులను ఆర్డర్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడం ద్వారా పొందిన ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించాలనే ఉద్దేశ్యంతోనే డీమార్ట్ భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తుంది. తక్కువ ధరల కారణంగా వినియోగదారులు డీమార్ట్ స్టోర్లకు పోటెత్తుతున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటంతో స్టాక్ త్వరగా అయిపోతుంది. దీనివల్ల డీమార్ట్ తయారీ సంస్థలకు పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇస్తుంది. దీంతో ఆయా సంస్థలు కూడా డీమార్ట్‌కు కొంత డిస్కౌంట్‌పై వస్తువులను సరఫరా చేస్తాయి. ఈ తగ్గింపును కూడా డీమార్ట్ ప్రజలకు డిస్కౌంట్ల రూపంలో అందిస్తుంది. ఇదే డీమార్ట్ విజయ రహస్యం!

# పిల్లలకు నామకరణం : ఊహాకందని సంపాదన



మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా, ఆదాయాన్ని సంపాదించడానికి కొత్త కొత్త వ్యాపారాలు ప్రారంభించడం అక్కడా ఇక్కడా వింటూ ఉంటాం. అయితే ఈ వరుసలో పిల్లలకు పేర్లు పెట్టడం ద్వారా బోలెడంత సంపాదించవచ్చని తెలుసుకుంది ఓ మహిళ.

ఆమె పేరు హంఫ్రీ. న్యూయార్క్‌కు చెందిన మహిళ. పిల్లలకు పేరు పెట్టడానికి ఆమె అక్షరాలా పదిహేను వందల డాలర్లు!.

నవజాత శిశువుకు పేరు పెట్టడం అంత తేలికైన పని కాదు. జ్యోతిష్యంపై నమ్మకం ఉన్న వ్యక్తులు తమ బిడ్డలకు పేరు పెట్టాల్సి వచ్చినప్పుడు వర్ణమాలలో ఏ అక్షరంతో పేరు మొదలు పెట్టాలా అని ఆలోచిస్తారు. కొందరు తామనుకున్న పేరు పెట్టగలరు. ఎక్కడైనా పిల్లలకు పేర్లు అంటూ వెలువడిన పుస్తకాలనో లేక ఇంటర్నెట్ లోనో అన్వేషిస్తారు. మరికొందరు ఎవరో ఒకర్ని పేరు పెట్టమని సంప్రతిస్తారు.

అప్పుడే పుట్టిన బిడ్డను చూసేందుకు వచ్చిన వారిని ఏదైనా మంచి పేరు ఉంటే చెప్పమని, ఆ పేరు బహు అరుదుగా ఉండాలని, ఆధునికంగా ఉండాలని అడుగుతుండటం చూడొచ్చు. కొంతమంది తల్లిదండ్రులైతే బిడ్డ కడుపులో ఉండగానే పేర్లు పెట్టే విషయంలో చర్చించుకుంటూ ఉంటారు. తామనుకున్న పేరు ఆధునికంగా ఉందనుకుంటే ఆ పేరు పెట్టేస్తారు. ఇలా బిడ్డకు పేరు పెట్టడం అనేది ఓ తంతు. ఇంత చెప్తున్న నేను మా అబ్బాయికి పేరు పెట్టవలసి వచ్చినప్పుడు మా నాన్నగారికి ఉత్తరం రాసి మరీ అడిగాను. మీరు పెట్టే ఆధునికంగా ఉండాలని, అరుదైనదిగా ఉండాలని ఏవేవో కోరికలు వెల్లడించాను. అందుకు ఆయన సాత్యకి అనే పేరు పెట్టమని, నీ కిష్టమైతే ఈ పేరు పెట్టు, కాదంటావా ఏ రాయో రప్పో అని పేరు పెట్టుకో నీ ఇష్టం అని ప్రత్యుత్తరం రాశారు. అయితే మాకు సాత్యకి అనే పేరు నచ్చి అదే పెట్టాము. ఇక నేను పుట్టినప్పుడు నాకు మా నాన్నగారు రచయిత చలంగారి కుమార్తె షౌగారితో పేరు (జగదీశ్) పెట్టించారు.

పేరు అనేది ఒకరికి గుర్తింపు. పిల్లవాడు పెరిగి యుక్తవయస్కుడై ముసలి వాడవవచ్చు. ఎదిగేకొద్దీ రూపురేఖలు మారడం సహజం. కానీ మన పేరు జీవితాంతం మనతోనే ఉంటుంది.

అయితే పిల్లలకు పేరు పెట్టడం అనేది కూడా ఓ వృత్తిగా చేసుకున్న ఆమె ఊహాకందని రీతిలో డబ్బులు గడించడం అనేది ఆశ్చర్యమే అనిపించింది.

అమెరికాకు చెందిన ఆమె పేరు టేలర్ ఎ. హంఫ్రీ. ఆమె వయస్సు 35 ఏళ్ళు. 2020లోనే 100 మందికి పైగా పిల్లలకు పేర్లు పెట్టే క్రమంలో ఆమె ఏకంగా లక్షన్నర డాలర్లు సంపాదించింది. అంటే మన భారత కరెన్సీలో రూ.1,14,44,655 (ఒక కోటి పద్నాలుగు లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు).

పేరు పెట్టడం ద్వారాకూడా డబ్బులు సమకూర్చుకోవచ్చన్న ఆమె పేరుసైతం అక్కడి " బడా వ్యాపారవేత్తల పట్టిక " లో నమోదవడం అనేది ఓ విశేషమే.

కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి, స్వచ్ఛమైన, పవిత్రమైన పేర్లను పెట్టడానికి ఇష్టపడతారని, వారు కోరుకున్న విధంగా పేరు పెట్టడం అన్నది అంత సులువైన పని కాదని, వాటిని వెతకడానికి తగినంత సమయం కూడా ఇవ్వని పెద్దలున్నారని ఆమె అన్నారు. అయితే అటువంటి వారికోసం కోరికలకు తగినట్టు హంఫ్రీ పేరు వెతికి సూచించినప్పుడు "అందుకేనండీ మీ దగ్గరకు వచ్చాం...ఎంత బాగుందో పేరు" అని ఆమెకు ధన్యవాదాలు చెప్పి డబ్బులు ఇచ్చే తల్లిదండ్రులున్నారు.

అందువల్లే న్యూయార్క్‌కు చెందిన ఈమెను "ప్రొఫెషనల్ బేబీ నేమర్"గా అందరూ అభివర్ణిస్తుంటారు.

పిల్లలకు ఏ పేరు పెట్టాలో తెలియక తికమకపడే తల్లిదండ్రులకు ఆమె సేవ ఎంతగానో ఉపకరిస్తోంది. ఆమె ఒక బిడ్డకు పేరు పెట్టడానికి 1,500 డాలర్ల వరకు వసూలు చేస్తారు.

పేరు పెట్టే వ్యాపారాన్ని ఆమె 2015లో ప్రారంభించారు. 'వాట్స్ ఇన్ ఏ బేబీ నేమ్' అనే వెబ్‌సైట్‌ను కూడా ఆమె నడుపుతున్నారు. ఫోన్ ద్వారా అవసరమైన వారికి సరైన, తగిన పేరు ఎంపిక చేసి చెప్తుండే హంఫ్రీకి కస్టమర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం విశేషం.

ఒక్కొక్కప్పుడు తల్లిదండ్రుల ఆర్థిక స్థితిగతులు, వారి స్వభావాన్ని బట్టి ఫీజు విషయంలో ఆమె కాస్తంత హెచ్చుతగ్గులు అనుసరిస్తుంటారు.

పేరు పెట్టడంకూడా ఒక పనేనా అని ఎవరైనా అనుకోవచ్చు. ఇంటర్నెట్టులో సెర్చులోకెళ్తే పేరు దొరుకుతుంది కదాని అడగొచ్చు. కానీ హంఫ్రీ "ఈ పని అంత సులభం కాదు" అని అంటారు.

అదేమిటంటే... పిల్లల పేరెంట్స్ జీవితంలో మరిచిపోలేని సంఘటనలు, ప్రదేశాలు జోడించి ఆ మధుర జ్ఞాపకాలను జీవితాంతం గుర్తుంచుకునేలా పేరు ఉండాలని అంటుంటారట. ఇటువంటివన్నీ మనసులో పెట్టుకుని తాను పేరు సూచిస్తుంటానని ఆమె అన్నారు.

కొంతమంది జంటలు శిశువులకు పేరు పెట్టడానికి మాత్రమే కాకుండా, ప్రసవ




సమయంలో గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడానికి, మద్దతు ఇవ్వడానికి కూడా ఆమె సేవలను వినియోగించుకుంటారు.

న్యూయార్క్ యూనివర్సిటీలో డిగ్రీ చేసిన హంఫ్రీ ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు రకరకాల వృత్తులు చేశారు

ఇది కాకుండా, ఆమె ఈవెంట్ ప్లానర్ గా కూడా పని చేశారు. అలాగే హంఫ్రీ తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో తనను తాను రేకి ప్రాక్టీషనర్‌గా కూడా చెప్పుకున్నారు.

రెండు సినిమాలకు స్క్రీన్ ప్లే కూడా రాసిచ్చిన ఆమె టిక్ టాక్ లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. కారణం, ఆమె టిక్ టాక్‌లో తరచూ ఉచిత చిట్కాలను ఇస్తుంటారు.

హంఫ్రీ మాట్లాడుతూ, చాలా మంది తల్లిదండ్రులు ఎప్పుడో పెట్టిన తమ పిల్లల పేర్లను మార్చమని కోరుతుంటారని అన్నారు.

తమ పిల్లలకు పరిపూర్ణత కలగాలనే ఆశతోనే పేర్లు పెట్టించుకోవడానికి తల్లితండ్రులు తన వద్దకు వస్తుంటారని, తను పేరు పెట్టడంవల్ల కలిసొస్తుందనే నమ్మకమున్న వారే తనను సంప్రతిస్తుంటారని ఆమె మాట. కొందరు తల్లితండ్రులు పేరు ఫలానా మాటతో ఆరంభం కావాలని, మరికొందరు తామనుకున్న భావం పేరు మధ్యలో ఉండాలని అంటుంటారట. ఏదైతేనేం, హంఫ్రీ వ్యాపారం మూడు పేర్లు ఆరు డాలర్లు (మాట వరసకు) గా దినదినాభివృద్ధి చెందుతోంది.

**- యామిజాల జగదీశ్**

# సెలవులు వృధా చేయకుండా మీ పిల్లలకు సమ్మర్ వెకేషన్ ఇలా ప్లాన్ చేయండి!



ఈ ఏడాది సమ్మర్ వెకేషన్ రానే వచ్చింది. స్కూల్స్, కాలేజీస్‌కు హాలీడేస్ వచ్చినయ్. ఇక దాదాపు నెలన్నరకు పైగా పిల్లలకు సెలవులే. కొన్నేండ్ల క్రితం వరకు సెలవులంటే ఎగిరి గంతేసే వారు బడి పిల్లలు.. ఎండాకాలం సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ ఇంటికో, నాయినమ్మ ఇంటికో వెళ్లి నెల, రెండేళ్లు సరదాగా గడిపేవారు. అదే ఇప్పుడు పట్నంలో ఉండే పిల్లలు ఊర్లకు పోదామంటే వద్దు అంటున్నరు. తాతయ్య, నాయనమ్మ ఊర్లకంటే వెంటనే నో చెప్పేస్తున్నరు. రోజూ ఆదివారం లాగే రోజంతా కూడా ఏసీలు ఆన్ చేసుకొని స్మార్ట్ ఫోన్లు, టీవీ, కంప్యూటర్, ల్యాప్ టాప్‌లతోనే గడుపుతారు. ఏదో ఈవీనింగ్ అలా పార్కు లేదా సినిమా, రెస్టారెంట్‌కు వెళ్లి వచ్చేస్తారు. అయితే ఈ వేసవి సెలవుల సమయంలో అంటే నెలన్నర రోజులలో పిల్లలకు ఏదైనా పనికొచ్చేది నేర్పిస్తే మంచిదని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

**సమయాన్ని వృధా చేయకుండా..**

పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవ్వాలంటే ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ నేర్పితే బాగుంటుంది. టెక్నికల్‌గా, ఎడ్యుకేషన్ పరంగా కూడా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తే మంచిది. యోగా, మెడిటేషన్ వంటివి కూడా మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయి. చిన్నారులకు ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్‌లో ట్రైనింగ్ ఇప్పిస్తే బెటర్. క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కరాటే, యోగా, కబడ్డీ, డ్యాన్సింగ్, పెయింటింగ్, కంప్యూటర్, ఏఐ టెక్నాలజీ, ఆన్‌లైన్ క్లాసులు వంటివి కోచింగ్ ఇప్పిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతారు. అలాగే ఎడ్యుకేషనల్‌గా, టెక్నికల్‌గా కూడా ఎదిగేందుకు దోహదపడుతాయి.. అంతేగానీ ఇంట్లో ఏసీ, ఫ్యాన్‌లు ఆన్ చేసి స్మార్ట్ టీవీ/మొబైల్ ఇచ్చి ఆడుకోమని చెబితే, వైఫై పెట్టి కంప్యూటర్, ల్యాప్ టాప్ ఇచ్చేస్తే మీ బిడ్డల్ని మీరే చెడగొట్టిన వారు అవుతారు. ఈ నెలన్నర పాటు మీ బాబు లేదా పాపకు ఏం నేర్పించాలి.. దొరికిన ఈ ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా ఎలా ఉపయోగించాలి అని భార్యభర్తలు ఆలోచిస్తే మంచిది.


**కొన్ని పాఠశాలలు చేస్తున్నప్పటికీ..**

తమ పాఠశాలల్లో చదువుకునే పిల్లలను మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా కూడా నిలదొక్కుకునేలా ఆయా స్కూల్స్ మేనేజ్‌మెంట్లు ఆలోచన చేస్తు న్నాయి. సమ్మర్ వెకేషన్ క్యాంపులు పెట్టి విద్యార్థులను అట్రాక్ట్ చేస్తున్నాయి. హాలీడేస్‌లో టైం వేస్ట్ చేస్తున్నారనే ఉద్దేశంతో కొత్తగా స్పెషల్ క్యాంపుల పేరుతో ఆటలు, పాటలు, డ్యాన్స్‌లతో పిల్లలను సంతోషపరిచే కార్యక్రమాలు చేపడుతున్నారు. కొంత మంది స్పెషలిస్ట్‌ల ద్వారా ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్‌తో పాటు ఇతర యాక్టివీటిస్‌ను పిల్లలకు నేర్పించాలనే ఉద్దేశంతో ప్రోగ్రామ్స్ కండెక్ట్ చేస్తున్నాయి. కొన్ని ప్రైవేటు ఆర్గనైజేషన్లు, స్వచ్ఛంద సంస్థలు సైతం విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపుల పేరుతో సరికొత్త యాక్టివిటీస్ నేర్పుతున్నాయి. క్యారెం బోర్డు, చెస్, హాకీ, కీబోర్డ్, గిటార్ వంటి మ్యూజిక్‌లో ట్రైనింగ్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు వీలైన సమయాల్లో వచ్చి నేర్చుకోవచ్చంటూ ఆహ్వానిస్తున్నాయి. తల్లిదండ్రులు ఎండా కాలం సెలవుల్లో పిల్లలు సమయం వృధా చేయకుండా వారికి మీకు ఇష్టమున్న ఆటలు నేర్పిస్తే ఆరోగ్యంగా, దృఢంగా తయారయ్యే అవకాశం ఉంది.

**- సురేందర్ చింతకుంట్ల**

# ఆసక్తికరమైన ఘటన.. తప్పిపోయిన పెంపుడు కుక్క

## 529 రోజుల తర్వాత



మనలో చాలామంది పిల్లులను, కుక్కలను ఎంతో ప్రేమగా పెంచుకుంటారు. వాటిని తన ఇంట్లో ఒక సభ్యులుగా చూసుకుంటారు. అలా అల్లారుముద్దుగా పెంచుకునే తమ పెంపుడు కుక్క కనిపించకపోతే ఎంతో కుమిలిపోతారు. కుక్క కనిపించటం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేయటం, కుక్క ఆచూకీ చెప్తే భారీగా నజరానా అందజేస్తామంటూ ప్రకటనలు ఇవ్వటం వంటి ఘటనలు కూడా గతంలో చాలానే చూశాం. తాజాగా నెట్టింట ఓ మిస్సింగ్ కుక్క స్టోరీ వైరల్‌గా మారింది. ఎందుకంటే..ఈ కుక్క తప్పిపోయిన 529 రోజులకు తిరిగి యజమానుల దగ్గరకు చేరింది.

ఆస్ట్రేలియాకు ( చెందిన జార్జియా, జాషువా ఫిష్‌లాక్ అనే జంట డాక్స్‌హుండ్ జాతికి చెందిన ఓ కుక్కను పెంచుకుంటున్నారు. దీనికి వాలెరీ అని పేరు పెట్టి ఇంట్లో మనిషిలాగా చూసుకుంటున్నారు. 2023 నవంబరులో ఈ జంట కంగారూ ఐలాండ్‌కి ట్రిప్ వెళ్లారు. వెళ్తూ.. వెళ్తూ.. తమ పెట్ డాగ్ వాలెరీని కూడా వెంట తీసుకెళ్లారు. అయితే, అక్కడ అనుకోకుండా అడవిలో వాలెరీ తప్పిపోయింది. ఆ జంట దానికి కోసం వెతికినా ఫలితం లేకుండాపోయింది. దీంతో వారు కంగాలా వైల్డ్‌లైఫ్ రెస్క్యూ ) ఫిర్యాదు చేశారు.

వెంటనే గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ బృందాలు కుక్క ఆచూకీని కనిపెట్టలేకపోయాయి. నెలల తరబడి వెతికినా ఫలితం లేకపోవటంతో వారు ఒక వ్యూహాన్ని రచించారు. వాలెరీ యజమాని ధరించిన పాత టీషర్ట్‌ను ఉపయోగించి దాన్ని పట్టుకోవాలనుకున్నారు. ఆ టీషర్టును చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి, అడవిలోని పలు ప్రదేశాల్లో పడేశారు. దాని వాసన కనిపెట్టిన వాలెరీ చివరికి రెస్క్యూ బృందానికి చిక్కింది. దాదాపు 529 రోజుల తర్వాత తమ పెంపుడు కుక్క తిరిగి ఇంటికి రావటంతో జార్జియా, జాషువాలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే, వాలెరీ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ 'లాస్ట్ డాగ్ సిండ్రోమ్' అనే పరిస్థితి కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. చాలా రోజులుగా అడవిలో ఒంటరిగా ఉండటంతో వాలెరీ మనుషులను చూసి భయపడుతుందన్నారు. త్వరలోనే సాధారణ స్థితికి వస్తుందని చెప్పారు.

## సింహాచలం దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):–** ఉత్తరాంధ్ర ఇలవేల్పు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లోని 300రూపాయలు క్యూ లైన్ లో జరిగిన దుర్ఘటనపై శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి గోడకూలి 8 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరి కొంతమంది క్షతగాత్రులు అవ్వడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ , అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం.
SANDT_WAT_25_S_DEF-CABLES

పని పేరు: వాల్తేరు డివిజన్ వ్యాప్తంగా (సీనియర్ సెక్షన్ ఇంజనీరు/సిగ్నల్/కోరాపుట్, సీనియర్ సెక్షన్ ఇంజనీరు/సిగ్నల్/ జగదల్‌పూర్ & సీనియర్ సెక్షన్ ఇంజనీరు/సిగ్నల్/శృంగవరపుకోట వారి పరిధిలోని KK &KR లైను సెక్షన్స్ నందు) పాడయిన (సిగ్నల్ & టెలికాం) కేబుల్స్ రిప్లేస్‌మెంట్ చేయుట.

ప్రకటిత విలువ: ₹ 1,35,20,027.50,
బయానా: ₹ 2,17,600/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు.
బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 05.05.2025
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 19.05.2025న 1500 గంటలు.

ఈ టెండర్లుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

ఇ-టెండరుకు డాక్యుమెంట్లు మరియు సవరణతోపాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు
PR-80/Q/25-26

# అప్పన్న నిజరూపాన్ని దర్శించి తరించిన భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి దిబ్బ వీధిలో వేంచేసియున్న వరహాలక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం బుధవారం తెల్లవారుజామున వైభవంగా ప్రారంభమైంది. స్వామి వారి నిజరూప దర్శనం చేసుకొని భక్తులు తరించారు. వేకువజాము నుండి ఆలయం భక్తుల తాకిడితో కళకళ లాడింది. జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్ బి.వి రమణ, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలకుండా ఆలయ నిర్వాహకులు మల్ల రామచంద్రరావు తగు చర్యలు తీసుకున్నారు. చందనోత్సవం సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.



# నర్సీపట్నం మున్సిపాలిటీ సాధారణ సమావేశం

## పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సభ్యులు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):–** నర్సీపట్నం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు .

ఈ సమావేశంలో, కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది పర్యాటకులకు, అలాగే సింహాచలంలో క్యూ లైన్‌లో మరణించిన 8 మంది భక్తులకు సభ్యులు సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణంలో లోల్టేజీ, థర్డ్ వైరు, వార్డుల్లో అవసరమైన విద్యుత్ స్తంభాలు తదితర సమస్యలను సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిఈఈ కె.వి త్రినాధరావు మాట్లాడుతూ, సోలార్ వినియోగం పై వార్డుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తమ వార్డులోని లో వోల్టేజ్ సమస్యలు, వీధిదీపాల అసౌకర్యంపై పరిష్కారం కోసం డిఈఈ కి విజ్ఞప్తి చేశారు. 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, 9వ వార్డ్ జనసేన కౌన్సిలర్ సౌజన్య, 11వ వార్డ్ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, 20వ వార్డ్ కౌన్సిలర్ రామరాజు తమ తమ వార్డుల్లోని విద్యుత్ సమస్యలను. సమావేశంలో ప్రస్తావించారు . కౌన్సిల్ సభ్యులు తెలిపిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని డిఈఈ త్రినాధరావు తెలిపారు. నర్సీపట్నంలో ట్రాఫిక్ సమస్య అస్తవ్యస్తంగా ఉందని. రేష్ డ్రైవింగ్, బహిరంగ మద్యపానం, ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉందని. వ్యాపారస్తులు ఇష్టం వచ్చినట్లు సరుకుల అన్ లోడింగ్ టైమింగ్స్ లేకుండా ప్రధాన రహదారిపై అన్ లోడింగ్ చేస్తున్నారని దానివలన భారీ ట్రాఫిక్ జామ్ జరుగుతుందని, కృష్ణ బజార్ వద్ద పలావ్ పాయింట్ల వలన ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, నారాయణ స్కూలు వద్ద ట్రాఫిక్కు సమస్య ఎక్కువగా ఉందని, భారీ వాహనాలు సమయపాలన పాటించకుండా ప్రధాన రహదారిపై తిరుగుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నాయని, పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు పట్టణ ఎస్సై ఉమామహేశ్వరరావు సమాధానమిస్తూ, అన్ని ఏరియాలలో ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 8వ వార్డ్ కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో కుక్కల బెడద, కోతులు బెడద చాలా ఎక్కువగా ఉందని వాటిని అరికట్టాలని మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం జరిగిన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్

సమావేశంలో నిధులు మంజూరుకు సంబంధించి కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. మున్సిపాలిటీలో 9 నెలల కాలంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.21కోట్ల నిధులు మంజూరు చేయించారన్న విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ, వీఎంఆర్డీఏ నుంచి కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే తీసుకువచ్చారని, మిగతావి 15వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులన్నారు. ఈ నిధులు ప్రత్యేకంగా స్పీకర్ తీసుకొచ్చినవి కావని అలా తీసుకొస్తే వివరాలు చూపించాలని అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు సరైన జవాబు చెప్పలేక ఇబ్బంది పడ్డారు. దీనికి స్పందించిన కౌన్సిలర్ పద్మావతి సమాధానం ఇచ్చారు. నర్సీపట్నం మున్సిపాలిటీకి రూపాయలు 20 కోట్లు కాదు 9 నెలల కాలంలో రూ.21 కోట్లు అభివృద్ధి నిధులుగా తీసుకురావడంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ చూపారన్నారు.. గత ప్రభుత్వం చేతకాని పని తీరు వల్ల 15వ ఆర్థిక సంఘం వెనక్కి వెళ్ళిన నిధులను స్పీకర్ తిరిగి తెచ్చారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక అనవసరంగా మాట్లాడుతున్నారని అన్నారు.

## పీవోకేను స్వాధీనం చేసుకోవడమే పరిష్కారం.. భారత్‌కు బ్రిటిష్ ఎంపీ సూచన



**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన (బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్) స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్‌లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు.

**ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు సహకరిస్తాం: బ్రిటన్**

పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్‌ను కోరుతున్నట్లు బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూఢిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్‌లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడించింది. ఇరుదేశాలతో తమకు సత్సంబంధాలు ఉన్నందున వారి మధ్య ఉద్రిక్తతలు చెలరేగాలని తాము కోరుకోవట్లేదని పేర్కొంది. కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకొని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడాన్ని భారత్-పాక్ తమ బాధ్యతగా భావించాలని సూచించింది.

## విఆర్‌పికు ఘనంగా సన్మానం



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని పప్పుశెట్టి పాలెం వీఆర్వీగా బాధ్యతలు నిర్వహిస్తున్న నూకరాజును అభినందిస్తూ పప్పు సెట్టిపాలెం గ్రామపంచాయతీ శివారు గ్రామం నర్సింగబిల్లి జానకిరాంపురం, జమ్మదేవిపేట గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. గ్రామంలో అందరికీ వందరోజుల పని కల్పించడంలో సిబ్బంది పనితీరును గుర్తించిన ఉపాధి హామీ పథకం రాష్ట ప్రిన్సిపాల్ సెక్రటరీ చేతులు మీధగా అవార్డు తీసుకున్న సందర్భంగా గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాల బాబు, వార్డు నెంబర్లు అడిగర్ల నారాయణ, రాయపురెడ్డి సత్యవతి, రెండు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజు




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** వడ్డాదిలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా రూ. 1 కోటి 64 లక్షలుతో అదనపు భవనాలు కు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఎం.వి.వి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వియ్యపు అప్పారావు, బుచ్చయ్యపేట మాజీ సర్పంచ్ డొంకిన అప్పలనాయుడు, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, కొండపాలెం సర్పంచ్ ముచ్చకర్ల వెంకటస్వామి నాయుడు, పోలేపల్లి సర్పంచ్ సీత బుజ్జి, పోలేపల్లి ఎంపీటీసీ సీత సన్యాసినాయుడు, నీలకంఠపురం మాజీ సర్పంచ్ కోటా సత్యనారాయణ, బుచ్చయ్యపేట సర్పంచ్ సుంకర సూరిబాబు లక్ష్మి, కేపీ అగ్రహారం సీనియర్ నాయకులు అడ్దూరి శ్రీనివాసరావు, విజయరామరాజుపేట మాజీ సర్పంచ్ దొడ్డి కిషోర్ పాటు మండలంలో ఉన్న కూటమి నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయి అరెస్టు

### నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు వెల్లడి

**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):–** గత 12 సంవత్సరాల నుండి పోలీసులు నుంచి తప్పించుకొని తిరుగుతూ మూడు కేసులలో ముద్దాయిగా ఉన్న ఒరిస్సా రాష్ట్రంలోని గుమ్మ ప్రాంతానికి చెందిన పాంగి అప్పారావు (40) ను కోటవురట్ల పోలీసులు అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డిఎస్పి పి శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం వెల్లడించారు. ముద్దాయిని అరెస్టు చేయడంలో కోటవురట్ల ఎస్సై జె రమేష్, నర్సీపట్నం రూరల్ ఎస్సై పి రాజారావు, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారన్నారు. పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న పాంగి అప్పారావు 2010వ సంవత్సరంలో కోటవురట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక హత్యా నేరం కేసులోనూ, అదేవిధంగా నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అత్యాచారం కేసులోనూ ముద్దాయిగా ఉన్నాడన్నారు. ముద్దాయి రిమాండ్ గా ఉన్నప్పుడు 2013వ సంవత్సరంలో పోలీసులనుండి తప్పించుకుని పారిపోయాడన్నారు. ఈ సంఘటనపై మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదు అయిందన్నారు. గత 12 సంవత్సరాలుగా పోలీసుల నుండి తప్పించుకొని పరారీలో ఉన్న ముద్దాయిని



ఉన్నతాధికారుల ఆదేశాలతో కోటవురట్ల, నర్సీపట్నం రూరల్ ఎస్సైలు, మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. 12 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని అరెస్టు చేసిన కోటవురట్ల ఎస్సై జె రమేష్, నర్సీపట్నం రూరల్ ఎస్సై పి రాజారావు, మరియు సిబ్బందిని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందించారని, అంతేకాక తన పరిధిలోని సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని అరెస్టు చేసినందుకు తాను కూడా ఎస్ఐలను, సిబ్బందిని అభినందిస్తున్నానని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు.

## ఎన్ డి పి ఎస్ కేసులో పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):–** 2023 సంవత్సరం నుండి పోలీసుల నుండి తప్పించుకు తిరుగుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బోయపాడు గ్రామానికి చెందిన లోతా రాంబాబు ఎలియాస్ మైఖేల్, రామ్ (36) ను మంగళవారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ తరలించామని నర్సీపట్నం పట్టణ సీఐ జి గోవిందరావు వెల్లడించారు. 2023లో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఎన్ డి పి ఎస్ కేసులో ముద్దాయి ఏ 4 గా ఉన్నాడన్నారు.నాటి నుండి తప్పించుకు తిరుగుతున్నాడని సిఐ తెలిపారు.

## సింహాచలం ఘటనపై పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన పరిసరాల్లో గోడ కూలిన ఘటనపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. "ఈ దుర్ఘటన హృదయవిదారకమైనది. ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించి ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించారని, మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. "ఈ ప్రమాదానికి కారణమైన నిర్మాణ లోపాలపై తక్షణమే విచారణకు ఆదేశించాం. ఎవరు బాధ్యులైనా కఠిన చర్యలు తప్పవు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవస్థానాల్లో భద్రతా సమీక్ష చేపడతాం," అన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నికృష్ట రాజకీయాలకు పాల్పడుతోంది

ప్రకృతి విపత్తుల వంటి విషాద ఘటనలను కూడా రాజకీయం చేయడం వైసీపీకి అలవాటయ్యిందని, బాధిత కుటుంబాల బాధను రాజకీయ లబ్ధికోసం వాడటం శోచనీయం అని విమర్శించారు. "ప్రతిపక్షంగా ఉండి బాధితులను పరామర్శించకుండా, ఓ విషాదాన్ని కూడా ప్రభుత్వంపై దుష్ప్రచారానికి వేదికగా మార్చే వైఖరిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఇది వారి రాజకీయం ఎంత స్థాయి దిగజారిందో స్పష్టంగా చూపుతోంది," అని పల్లా శ్రీనివాసరావు గారు అన్నారు.

# ఉల్లాస్'తో వయోజన విద్యకు ఊతం

## డిఆర్ఓ వై.సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఉల్లాస్' కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్ష రాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఉల్లాస్ కార్యక్రమం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ మాట్లాడుతూ ఉల్లాస్ పథకంపై ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి 24,977 మందికి వయోజన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అక్ష్యరాస్యత శాతం తక్కువగా గల మండలాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పంచాయతీరాజ్, గ్రామ సచివాలయం, గ్రామీ ణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. అంగన్వాడీలు, పాఠశాలల్లో పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కార్మికులలో నిరక్షరాస్యులైన వారిని గుర్తించి ఆ సమాచారాన్ని వయోజన విద్య అధికారులకు అందజేయాలని, వారిని ఈ పథకం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లను అక్షరాస్యతా కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి వాలంటరీ టీచరు కనీసం పది మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా చూడాలన్నారు. సచివాలయ స్థాయిలో సంక్షేమ సహాయకులు, విద్యా సహాయకులు ఈ కార్యక్ర మాన్ని పర్యవేక్షించాలని, నిరక్షరాస్యులను గుర్తించి సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛందంగా సేవలందించే టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ పథకానికి సంబంధించి సరఫరా చేసిన పుస్తకాలలోని పాఠాలను నిరక్షరాస్యులకు బోధించి, ప్రాథమిక అవగాహన పెంచాలని డిఆర్ఓ వై.సత్యన్నారాయణరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు డి.చిన్నికృష్ణ, కమిటీ సభ్యులు డీఆర్డీఏ పీడీ కె.శచీదేవి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి ఎస్. మంజులవాణి, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, ఇతర సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు ముఖ్యుడు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** లింగాయత్ సంప్రదాయాన్ని రూపొందించడంలో బసవేశ్వరుడు కీలక పాత్ర పోషించాడని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ మీటింగ్ హాల్ నందు 894వ బసవేశ్వరుని జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వరునడని అన్నారు. హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కడు. ఇతనిని బసవన్న, బసవుడు. విశ్వ గురువుని పిలుస్తారు. అన్నమయ్య, వేమన, వీర బ్రహ్మం భావాలలో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుని కారణమని తెలిపారు. పాల్కురికి సోమనాథుడు రచించిన బసవ పురాణం తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయ్యింది, దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు , భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం అని చాటి చెప్పారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఇంచార్జి ఏవో వాసు నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 4/30/2025 8:25 PM Page 6



# రాష్ట్ర కోశాధికారిగా యుగంధర్ ఎన్నిక



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఆప్టాసా బుధవారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఇటీవల(28.04.2025) విజయవాడ నందుగల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో విజయనగరం జిల్లా ట్రెజరీకి చెందిన ఎల్.వి. యుగంధర్ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీ వంగా ఎన్నికైన సందర్భంగా ఆప్టాసా జిల్లా అధ్యక్షులు ఎం ఆది నారాయణ, జిల్లా కార్యదర్శి పి.ఎస్. కిరణ్ కుమార్, ఇతర విజయ నగరం జిల్లా ట్రెజరీ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది సమయ పాలన పాటించి పనితీరు మెరుగు పరుచుకోవాలని సంబంధిత అధికారులును జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ పురోగతి మరియు పనితీరు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, వంటి వ్యాధులకు శస్త్రచికిత్సలు జరిగేలా చూడాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న, గర్భిణీలను ముందు గా గుర్తించి వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. 100% నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్ (ఎన్ సి డి ) సర్వే చెయ్యాలని. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బలు భారిన పడకుండా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు తగు ఏర్పాట్లు చేసి ప్రాథమిక చికిత్స నిమిత్తం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి కెన్సర్ బారిన పడిన వారిని గుర్తించి వారికి సరియైన చికిత్స అందిచాలని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగేలా చూడాలని, మలేరియా, డెంగ్యూ కేసులు లేకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శాంతి ప్రభ, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీర జ్యోతి డి పి ఎమ్ ఓ డాక్టర్ ప్రశాంతి, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ డాక్టర్ సత్యవతి జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యురాలు. ప్రముఖ వైద్యులు, , భీశెట్టి వెంకట సత్యవతి పుట్టినరోజు వేడుకలు స్థానిక వివేకానంద నగర్ లోని ఆమె స్వగృహంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ , యువజన నాయకులు ఉగ్గిన అప్పారావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, సీనియర్ నాయకులు బొండా శంకరరావు, కూండ్రపు, సత్తిబాబు, సోషల్ మీడియా డొంక సత్తిబాబు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఆలయం వద్ద సిమెంట్ బెంచీలు వితరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండుగను మే 8న ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చింతల విశ్వనాథరావు లక్ష్మీ దంపతులు రెండు సిమెంట్ బెంచీలను బుధవారం ఆలయం వద్ద వితరణ చేశారు. వారికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

## జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ప్రతి శుక్రవారం పాడేరు ఐటిడిఏ సమావేశమందిరం నందు, ప్రతి సోమవారం రంపచోడవరం ఐటీడీఏలో, ప్రతి బుధవారం చింతూరు ఐటీడీఏ లో నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఉదయం 10.30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందనీ, అదేవిదంగా జిల్లా వ్యాప్తం గా అన్ని మండల కేంద్రంలలో తహశీల్దార్లు, ఎంపిడిఓలు ప్రతి సోమవారం వారి వారి కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో అర్జీలు స్వీకరించి ఆన్లైన్ నందు నమోదు చేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలనీ, అదే విధంగా అర్జీ వివరాలు అర్జీదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశిస్తూ మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. అర్జీదారులు వారి యొక్క అర్జీ పరిష్కారం కాకున్నా మరియు అర్జీ సంబంధిత పరిష్కార వివరాలు తెలుసు కోవాలనుకొన్న టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చునీ, ప్రజలు ఈ విషయాలను గమనించగలరు అని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ విషయాన్ని ఫిర్యాదుదారులు గమనించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం అన్ని మండల కేంద్రాలలో తప్పనిసరిగా మీ కోసం గ్రీవెన్స్ లు స్వీకరించాలనీ, స్వీకరించిన గ్రీవెన్స్ లు అన్నీ వెంటనే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించి పరిష్కార చర్యలు చేపట్టి ఆ వివరాలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని ఆ ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# భక్తుల దుర్మరణం దురదృష్టకరం

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** సింహాచలం చందనోత్సవానికి వచ్చిన ఏడుగురు భక్తుల దుర్మరణం దురదృష్టకరమని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. సింహాద్రి అప్పన్న దర్శనార్థం వచ్చిన భక్తులు గోడకూలి మృత్యువాత పడడం విచారకరమన్నా రు.వారి కుటుంబాలకు తన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని వారికి అవసరమైన సహాయ సహకారాలందించాలని డాక్టర్ శంకరరావు కోరారు.

# అక్రమ మద్యం 13 బాటిల్స్ స్వాదీనం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** బుధవారం అసిస్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు ఆదేశములు మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ ఎమ్ రమణ మరియు సిబ్బంది పాచిపెంట మండలంలో గురువునాయుడుపేట గ్రామం లో ఎమ్. రమణయ్య ని 13 మద్యం బాటిల్స్ తో పట్టుకుని,కేసు నమోదు చేయడం జరిగింది.తదుపరి విచారణ కొరకు కేసు ను ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సాలూరు కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది.రైడ్ లో హెచ్ సి శ్రీధర్ ఈసీ వి యమ్. నాయుడు, మనోజ్, పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** మహనీయుల జీవితాలను అధ్యయనం చేసి, వారి గొప్పదనాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. జిల్లా యువజన సంక్షేమశాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేద్కర్, బసవుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహానుభావుల త్యాగం, గొప్పదనాన్ని ప్రతీఒక్కరూ తెలుసుకొని చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం గొప్పవారి జీవిత చరిత్రలను చదవాలన్నారు. దీనికోసం మహనీయుల వర్థంతులను, జయంతులను ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. మహాత్మా బసవేస్వరుడు 12వ శతాబ్దంలోనే సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని కొనియాడారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ బేధాలను, లింగ వివక్షతను వ్యతిరేకించి, లింగాయత్ ధర్మాన్ని స్థాపించారని చెప్పారు. అప్పట్లోనే సామాజిక చైతన్యం కోసం కృషి చేసిన బసవేశ్వరుడు, తదనంతర కాలంలో ఎంతోమంది చైతన్యకారులకు స్ఫూర్తి నిచ్చారని అన్నారు.

ముందుగా సెట్విజ్ ఇన్ఛార్జి సిఈఓ సోమేశ్వరావు మాట్లాడుతూ బసవేశ్వరుడి జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, టూరిజం అధికారి కుమాస్వామి, సెట్విజ్ సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వరావు, జెడిఏ తారకరామారావు, కలెక్టరేట్ ఏఓ దేవ్ ప్రసాద్, ఇతర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ నందు పాలీసెట్ 2025 ఎంట్రన్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసినది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-00 వరకు ఈ పరీక్షను నిర్వహించారు. ఈ ఎగ్జామ్ కు విద్యార్థిని విద్యార్థులు ముందుగా సెంటర్ కు వచ్చి తమ యొక్క హాల్ టికెట్ నెంబర్ ను సరిచూసుకొని పరీక్ష ప్రశాంతంగా రాయడం జరిగినది ఈ సెంటరకు 1201 విద్యార్థులు కు గాను1135 విద్యార్థులు 94.5% హాజరయ్యారని పాలిటెక్నిక్ ఎంట్రన్స్ చీఫ్ సూపరేండెంట్ డాక్టర్. జె. గణేష్ ప్రసాద్ రెడ్డి తెలియజేసారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ కార్యకర్తల కోడిగుడ్ల దాడి

విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. ఆ సమయంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కార్యాలయంలోనే ఉన్నారు. బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని పోలీసులతో ఆమె వాగ్వాదానికి దిగారు. విజయవాడలో ఉదయం నుంచి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. రాజధాని లోని ఉద్దండరాయుని పాలెంలో పర్యటిస్తానని వైఎస్ షర్మిల ముందుగా ప్రకటించారు. దీంతో ఆమె నివాసం వద్ద బుధవారం బందోబస్తు చేసి ఆమెను హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం షర్మిల పోలీసులతో వాగ్వాదానికి దిగి అక్కడి నుంచి విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో బీజేపీ కార్యకర్తలు అక్కడికి చేరుకొని కార్యాలయం పై కోడిగుడ్లు విసిరారు. దీంతో షర్మిల బయటకి వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బిజెపి కార్యకర్తలను ఆ విషయం డిమాండ్ చేశారు. ఈ సమయంలో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం రోడ్డుపైకి చేరుకుని బైఠాయించారు. ఉద్రిక్తత కొనసాగుతూ ఉంది. లాఠీచార్జి చేసి కార్యకర్తలను చెదరగొట్టారు. షర్మిల ఆందోళన కొనసాగుతూ ఉంది.

# పన్ను ఎగవేత దారుల పై ఎఫ్ ఐ.ఆర్ నమోదు చేయాలి

## సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** పన్ను ఎగవేతదారులకు సంభందించి ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేయించుటకు పోలీస్ యంత్రాంగం వారుతో చర్చించి తహసిల్దార్లు తో సమన్వయము చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యములో. రాష్ట్ర పన్నుల సంయుక్త కమీషనర్, ఉప కమీషనర్, జిల్లా సర్వే, భూమి రికార్డుల అధికారి, సంబందిత తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుతో ఆయన ఛాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ వారు జి.ఎస్.టి బకాయిలు, జనరల్ సేల్స్ టాక్స్, వ్యాట్ చట్టంలో గల బకాయిలు, రెవిన్యూ రికవరీ కేసులకు సంభందించి, పన్ను ఎగావేతదారుల నుండి బకాయి రాబట్టుటకు జిల్లా యంత్రాంగం సహకారం కోరడమైనది.

జె సి స్పందిస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దారులకు మార్గనిర్దేశం చేసారు. సరియైన ప్రణాలికను సిద్ధం చేయవలసిందిగా సంయుక్త కమీషనర్, రాష్ట్రపన్నులు మరియు ఉప కమీషనర్ రాష్ట్రపన్నుల వారికి సూచించారు. అందులో భాగముగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ చట్టం లో గల కేసులకు సంభందించి చట్ట ప్రకారం తగు అనుమతులను మంజూరు చేయుటకు మరియి సెంట్రల్ రెవిన్యూ రికవరీ చట్టం గల కేసులకు సంభందించి ఉత్తర ప్రత్యుత్తరములు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమీక్షలో అదనపు ఎస్.పి సౌమ్య లత, ఆర్.డి.ఓ కీర్తి, జిల్లా అధికారులు, సంయుక్త కమీషనర్, రాష్ట్ర పన్నులుబీ ఉప కమీషనర్, రాష్ట్ర పన్నులుబీ జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల అధికారి, విజయనగరంబీ సంబందిత తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** దేవరాపల్లి, చింతల పూడి మారిక గ్రామాలు మధ్యలో అదాని హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం కోరకు ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. బుధవారం, చింతలపూడి పంచాయతీ లో పర్యటించి సమ్మెదలో గిరిజనులతో కలిసి అందోళన చేసారు,అనంతరం వారు మట్లాడుతూ పవన్ కల్యాణ్ అడవి బాటపట్టడం అంటే అడవులను తాకట్టు పెట్టడం కాదన్నారు. గిరిజనులు బ్రతుకులు నాశనం చేయడానికి అడవి బాట పట్టి నట్లు గిరిజనులకు అర్ధమోతుందని తెలిపారు.చింతలపూడి పంచాయతీలో శారదా నదిపై ప్రాజెక్టులు నిర్మించి దాని ద్వారా పంపుంగ్ చేసి వేపాడ మండలం కరక వలస పంచాయతీ చివారు మారికలో 30 వ సర్వే నెంబర్లు లో 213 ఎకారాలు భూమి తీసుకోని హైడ్రోపవర్ పవర్ ప్లాంట్లు నిర్మాణం చేయాలని నిర్ణయాన్ని గిరిజనులు పూర్తిగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు. గిరిజనులు అభి ప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఎటువంటి పనులు చేపట్టాలని చూసిన తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతం లోని హైడ్రోపవర్ ప్లాంట్లు పెట్టోద్దని గత కోంత కాలంగా గిరిజనులు ఆందోళన చేస్తుంటే మరో పక్కన అనుమతులు ఇవ్వడానికి రహస్య సర్వేలు చేసి,ఇప్పుడు అడ్డగోలుగా అనుమతి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు? అటవి హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం చేత గాని ప్రభుత్వం దట్టమైన అటవీ ప్రాంతాన్ని అదానికి ఎలా కట్ట బెడుతున్నారని ప్రశ్నించారు? అదాని కన్ను రైవాడ, ప్రాజెక్టుపై పడిందని తెలిపారు, రైవాడ ప్రాజెక్టుకు వచ్చే శారదా నది పైన అదాని కన్ను పడిందన్నారు, అత్యంత కీలకమైన జీవ నదులలో ఇది ఒక్కటని తెలిపారు శారదా నది కీలకమైన జీవనదిగా ఉండడంతో పాటు దట్టమైన అటవి ఈప్రాంతాన్ని అదాని కంపెనీ హైడ్రోపవర్ ప్లాంట్లులకు ఎంచు



కున్నారని తెలిపారు, దీనికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు చకచకా అను మతులు ఇచ్చేస్తున్నాయని తెలిపారు,దీంతో అదాని చేతు ల్లోకి రైవాడ ప్రాజెక్టు పూర్తిగా వెళ్ళి పోతుందని తెలిపారు. దీని వలన ఆయకట్టు రైతులు బుగ్గి పాలు అయ్యి భూములు బీడు బారి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రాజెక్టు చుట్టు ఉన్న గిరిజనులు బ్రతుకులు పూర్తిగా నష్టం కలుగుతుందని తెలిపారు , రైవాడ ఆయ కట్టు భూములు ఎడారిగా మార బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు, ఇప్పటికే అదాని కంపినికి చేందిన ఏజెంట్లు ఈప్రాంతాన్ని చుట్టు ముట్టారని తెలిపారు.ఈప్రాంతం లోని నివాసం ఉంటు పవర్ ప్లాంట్ పనులు ప్రారంబించాలని తెలిపారు,ఇప్పటికే గిరిజనులు, ఎక్కడి కక్కడ అడ్డుకోని పంపించేస్తున్నారని తెలిపారు,రైవాడ ఆయకట్టు క్రిందన ఉన్న గ్రామల సర్పంచ్ లు,ఎంపిటిసిలు నీటి సంఘాల చైర్మెన్లు, స్తానిక ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా రైతులను చైతన్యం చేసి జోక్యం చేసుకొని గిరిజనులను రైతులను పోరాటానికి సిద్ధం చేయాలని కోరారు. గిరిజనులు పట్టువదల కుండా పోరాడుతున్నారని తెలిపారు. దీనికి రైవాడ, రైతులు తోడు అయ్యి అడ్డు కోవాలని తెలిపారు. మారిక ఈప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే,దేవరాపల్లి మండలం లోని చింతలపూడి కోండగంగుబూడి కరకవలస తామారబ్బ కల్యాణి గుమ్మి వీలుపర్తి. పంచాయతీలో సగం గ్రామాలకు, రైవాడ ప్రాజెక్టుకు గల ఆయకట్టు భూముల రైతులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు,దింతో పాటు గిరిజనులు జీవన పరిస్థితి పూర్తి దెబ్బతి నడంతో పాటు వన్య ప్రాణులకు,అటవీ ప్రాంతానికి నష్టం కలుగు తుందని తెలిపారు ఇంత మందికి నష్టం జరుగు తుందని తెలిసి కూడా పాలక వర్గాలు,అదాని కంపెనీకి ప్రాజెక్టులను అడవులను తాకట్టు పెట్టి పబ్బం గడుపు కోవాలని చూస్తున్నాయని తెలిపారు.అదాని హైడ్రోపవర్ ప్లాంట్ యెక్క ప్రమాదం తీవ్రంగా ఉంటుందని ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రభుత్వ, అదికారులు అనుమతులు ఇవ్వరాదని కోరారు ప్రభుత్వ, అదికారులు ఆనుమతులు ఇవ్వడం వలన ఈప్రాంతం లోని గిరిజనులకు, అదాని మనుసులకు ఘర్షణులు జరిగే ప్రమాదం ఉందన్నారు ఈప్రాంతంలోని హైడ్రోపవర్ ప్లాంట్ పనులు జరగాలంటే గిరిజనులు అనుమతి అవసరమన్నారు ఇప్పటికే మారిక గ్రామానికి చేందిన గిరిజనులు తీవ్రమైన ఆగ్రహం తో వేపాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండు రోజులు వంటావార్పు కార్యక్రమం చేపాట్టి నిర్సన తెలిపారని అన్నారు ఈప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ అనుమతి ఇవ్వాలంటే గ్రామసభ పంచాయతీ తీర్మానం పీసాచట్టం అటవి హక్కులు చట్టం 1/70 చట్టం లాంటి అనేకమైన తీర్మాణాలు ఇవ్వవల్సి ఉందన్నారు విటిని దిక్కరించి ప్రభుత్వం, పారెస్టు అదికారులు ఎవిదంగా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు,గిరిజనులు చిన్న పాటి పోడు వ్యవసాయం చేస్తే కేసులు పెట్టె ప్రభుత్వం అడవులు నాశనం చేసె అదాని కంపెనీకి అడవులు తాకట్టు పెడాతరా! అని ప్రశ్నించారు? ఈప్రారంతలోని హైడ్రోపవర్ ప్లాంట్ కు ఎటువంటి అనుమతులు ఇవ్వ రాదని కోరారు,అడవులను రిజర్వేయర్లును అదాని కంపెనీకి తాకట్టు పెట్టె ప్రయత్నాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేసారు.

# సింహాచలం ఘటనపై సి.ఎం రమేష్ దిగ్భ్రాంతి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడం కారణంగా దర్శనం క్యూ లైన్ లో ఉన్న భక్తులు మృతి చెందిన ఘటన పట్ల రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.చందనోత్సవ సమయాన ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం నిజంగా దురదృష్టకరం అని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా అధికారులతో ఘటన గురించి తెలుసుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఘటనపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించింది అని అదేవిధంగా అక్కడ పరిస్థితులు గురించి జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది అని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ ప్రాంతంలో బలమైన రక్షణ చర్యలు తీసుకుంటాం అని తెలియ చేశారు.

2nd pages11.qxd 4/30/2025 8:25 PM Page 7



## హిందీ విభాగ పత్రిక ప్రతిభ మ్యాగజిన్ 18వ సంచిక ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సెయింట్ జోసెఫ్ కళాశాల హిందీ విభాగ పత్రిక సృజనాత్మక ప్రాజెక్టుగా 30 ఏప్రిల్ 2025 న ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ ద్వారా అధికారికంగా విడుదల చేయబడింది. కార్యక్రమంలో, ప్రిన్సిపల్ విద్యార్థి రచయితలకు పత్రిక కాపీలను అందిస్తూ వారి ప్రతిభ మరియు నిబద్ధతను ప్రశంసించారు. ఎడిటర్ మరియు హిందీ విభాగాధిపతి డాక్టర్ పి. కె. జయలక్ష్మిని హిందీ శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎస్. దీప్తి కృషిని ప్రశంసించారు.

గత 19 సంవత్సరాలుగా, ప్రతిభ విద్యార్థుల సృజనాత్మక వ్యక్తీకరణలను ప్రదర్శించడానికి, ముఖ్యంగా హిందీ మాట్లాడని ప్రాంతాలలో, భాష మరియు సాహిత్యంపై వారి ప్రేమను పెంపొందించడానికి ఈ పత్రిక ఒక వేదికగా పనిచేస్తుందని చెప్పారు.

## 15 లక్షలతో పైప్ లైన్ నిర్మాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ నిధులతో 84 వ వార్డులో సాలాపువానిపాలెం గ్రామంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి నెలకొన్న కారణంగా వేసవి కాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా అత్యవసరంగా 15 లక్షలతో గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి బుధవారం 84 వ వార్డు ఇంచార్జ్ మాధ%శీ% శెట్టి నీలబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అర్బన్ డెవలప్మెంట్ మౌలిక సదుపాయాల ఫైనాన్స్ కార్పొరేషన్ పీలా గోవింద సత్యనారాయణ పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాదంశెట్టి చిన్న తల్లి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేశారని 84 వ వార్డు ఇన్చార్జి నీలబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాలాపు మోహన్ సాలాపు రమణ సాలాపు నాగరాజు సాలాపు అప్పారావు సాలాపు తాతారావు వాటర్ వర్క్స్ ఏఈ వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ అంటూ గిరిజన ప్రాంత నిరుద్యోగులకు మోసం చేసిన ప్రభుత్వం



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** కూటమి ప్రభుత్వం డీఎస్సీ అంటూ గిరిజన నిరుద్యోగులను మోసం చేసిందని అల్లూరి సీతారామ జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు గబ్బడ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ గిరి ప్రాంతంలోని డీఎస్సీ పోస్టులు ఉద్యోగాలు గిరి ప్రాంతం నిరుద్యోగులకు వస్తాయని ఆశించారని కానీ ప్రభుత్వం ఆకలితో ఉన్నవారికి ఎంగిలి ఆకు విసిరినట్టు డీఎస్సీ ప్రకటించిందని ఆయన విమర్శించారు. ఈ ప్రాంతంలోని నూటికి నూరు శాతం ఉద్యోగాలు గిరిజన ప్రాంత నిరుద్యోగులకు కేటాయించాలని, చంద్రబాబు నాయుడు గద్దెనెక్కడం కోసం ఎన్నికల ముందు లేనిపోని హామీ లు ఇచ్చారని ఆయన ఎద్దేవ్ చేశారు. గిరిజనప్రాంతంలోని డీఎస్సీ పోస్టులు గిరిజన యువకులతో భర్తీ చేయాలని గిరిజన ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక డిఎస్సి కోసం మే 2 శుక్రవారం నాడు ఇచ్చిన రాష్ట్ర గిరిజన ప్రాంతం బందుకు వైఎస్ఆర్సిపి మద్దతు ఉంటుందని ప్రతి ఒక్కరూ బందులో పాల్గొని గిరిజనలు గుండె చప్పుడు ప్రభుత్వానికి వినిపించాలని బంద్ ను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు గబ్బడు శేఖరు ప్రజలను కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్-2025 పరీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** నేడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పాలీసెట్ పరీక్షకు 9049 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 8512 (94% ) మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో బాలురు 4974 (95.3%) మరియు బాలికలు 3538 (92.5%) హాజరయ్యారు. అనకాపల్లిలో ఏర్పాటు చేసిన 14 సెంటర్లలో మొత్తం 6216 (94.33%) మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 3602 (95.6%) బాలురు , మరియు 2614 (92.7%) మంది బాలికలు ఉన్నారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన 09 సెంటర్లలో మొత్తం 2296 (93.3%) మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 1372 (94.4%) మంది బాలురు, 924 (91.8%) మంది బాలికలు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా జరిగిన పాలీసెట్ పరీక్షకు హాజరయ్యేందుకు ఉదయము నుంచే విద్యార్థులు పరీక్షా సెంటర్లవద్ద బారులుతీరారని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు మరియు ప్రథమ చికిత్స కిట్ లను అన్ని సెంటర్లలో ఏర్పాటు చేయడము జరిగిందని. జిల్లావ్యాప్తంగా 23 సెంటర్లలో పాలీసెట్-2025 పరీక్ష ప్రశాంతముగా ముగిసిందని పాలీసెట్ 2025 జిల్లా సమన్వయకర్త ఐ.వి.ఎస్.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.

## మేము ప్రారంభించింది - మీరు ప్రారంభిస్తామని చెప్పడం సిగ్గుచేటు... కొప్పిశెట్టి

- మా ప్రభుత్వంలో చేసినవి మీరు వెళ్లి శంకుస్థాపన చేశారు
- అది మర్చిపోయారా - టిడిపి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నక్కపల్లి మండలం వేంపాడు గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ లో 5 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రైతుల లో వోల్టేజ్ తో రాత్రిపూట ఇస్తున్న కరెంటుతో పడుతున్న కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ కూటమి ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన విషయం తెలిసిందే, అయితే ఆదివారం మళ్లీ కొంతమంది వైసీపీ నాయకులు సబ్స్టేషన్ కు వెళ్లి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ట్రాన్స్ఫార్మర్ ని మళ్లీ ప్రారంభిస్తామని ఇది జగన్ ఇచ్చిందని వాళ్ల ప్రకటించడం సిగ్గుచేటని, ప్రజలు నవ్వుతున్నారని మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుందని ఇంకా వాళ్లు అధికారంలో ఉన్నారనే భ్రమలో ఉన్నారని, మేము ప్రారంభించింది మళ్ళీ వాళ్ళు వెళ్లి ప్రారంభిస్తామని ఇది జగన్ ఇచ్చిందని చెప్పడం ఎంత సిగ్గుచేటని అన్నారు. ఎప్పుడో మీ వైసీపీ గవర్నమెంట్ లో మంజూరు అయితే మీ గవర్నమెంట్ లోనే ఎందుకు ప్రారంభోత్సవం చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఆ ట్రాన్స్ఫార్మర్ ఎక్కడుందని తొమ్మిది నెలల తర్వాత ఎందుకు మేము ప్రారంభించామన్న దానిపై మినిమం ఆలోచన కూడా లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి బుడద జల్లే ఆలోచనలు చేయడం వల్ల మీ ప్రభుత్వాన్ని పడదోసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇలాంటి మభ్య పెట్టే మాటలు మాట్లాడటం వల్లే మీ ప్రభుత్వాన్ని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని దేశంలో 11 సీట్లున్న ప్రభుత్వం ఎక్కడైనా ఉందంటే అది మీ ప్రభుత్వమేనని అన్నారు. మీ ప్రభుత్వంలో ప్రజలకు మంచి పనులు చేస్తే మీరు 11 సీట్లకే ఎందుకు పరిమితమయ్యారని, మీరు గతంలో చేసినవి మర్చిపోయినట్టున్నారు అని, నక్కపల్లి లో 30 పడకల ఆసుపత్రినీ 50 పడకల ఆస్పత్రిగా 2019 ఫిబ్రవరి 16న జీవో విడుదల చేసి శంకుస్థాపన చేస్తే ఆ జీవోతో 50 పడకల ఆసుపత్రిని చేస్తే అది మీరే చేశారని చెప్పుకుంటున్నారని, అలాగే ఆనాడు నక్కపల్లి ఎమ్మార్వో ఆఫీస్ మా ప్రభుత్వంలో అనిత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పూర్తిగా నిర్మిస్తే మీరు వెళ్లి శంకుస్థాపన చేశారని, ఏపీఐఐసి భూముల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో అనిత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రైతులందరికీ 18 లక్షల రూపాయలు ఇచ్చి, డిపారం భూముల రైతులకు 12 లక్ష రూపాయలు ఇచ్చి, ఎవరైతే సాగుదారిలో ఉన్నారో వారందరికీ కూడా 6 లక్షల రూపాయలు ఇచ్చి, అక్కడ ఉన్న చెట్లకు పాకలకి చాలా వాటికి డబ్బులు ఇస్తే, ఇంకా కొంత మంది మిగిలిపోతే మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక రైతు కని ఒక చెట్టుకి కానీ ఒక పాక కి కానీ డబ్బులు ఇచ్చిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ఒక్క కంపెనీ నైనా తీసుకువచ్చే బాధ్యత అయినా తీసుకున్నారా అని అన్నారు. రాష్ట్రంలో మీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు అని దోచుకోవడం దాచుకోవడం అమ్మఒడి నాన్న తడి తప్ప ఏమీ చేయలేదని ప్రజలందరూ గమనించారని అందుకే మా ప్రభుత్వానికి 151 సీట్లు ఇచ్చి ప్రజల్లో కూర్చోబెట్టారని, మీకు 11 సీట్లు ఇచ్చి ఎక్కడా కనబడకుండా చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పింఛన్ల పంపిణీ అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**పాడేరు/జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** సామాజిక పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధిహామీ, డి ఆర్ డి ఏ, ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ మలేరియా అధికారులతో పలు అభివృద్ధి కార్యాక్రమాలపై , వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ పింఛన్ల పంపిణీలో మిగిలిన నిధులను తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పింఛన్ల పక్కాగా పంపిణీ చేయాలని చెప్పారు. స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించాలని సూచించారు. మండలంలో నాలుగు వేల మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశించారు. మంజూరు చేసిన ఫారంపాండ్స్ పనులు ప్రారంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. జాబ్ కార్డు కలిగిన వేతన దారులకు పనులు కల్పించాలన్నారు. ఎంపిడి ఓలు, సిడిపి ఓలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని చెప్పారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు తగిన పోషకాహారం అందించి ఎదుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కిషోర్ బాలికా వికాస కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. బాలల హక్కులు, విద్యా కార్యాక్రమాలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు. అంగాన్వాడీ కేంద్రాలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. సికిల్ సెల్ ఎనీమియ పరీక్షలు నిర్వహించాలన్నారు. దోమల మందులు పిచికారీ పనులు నిర్దిష్టమైన గడుపులోగా పూర్తి చేయాలన్నారు. దోమల మందు పిచికారీ పనులుకు పంచాయతీ అధికారులు సిబ్బంది సహకారం అందించకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పరిషత్ సి ఇ ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వమా పిడి డా. విద్యాసాగర్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఐసిడి ఏస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, డి ఎల్ పి ఓ పిఎస్ కుమార్,22 మండలాల ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు పామర్రు నుండి లక్షమంది హాజరు : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం ఒక లక్ష మంది మోడీ బహిరంగ సభకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పామర్రు ఇంచార్జ్ మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు తెలియజేశారు. ఈరోజు ఉదయం శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో జరిగిన సమావేశం తోట్ల ఉళ్ళురు మండలం లో ఇప్పుడు జరిగిందని, మే 2 న అమరావతి లో జరిగే భారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి సభ విజయవంతం చేసే దిశ గా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఐదు సంవత్సరాలు అమరావతి విధ్వంసం తర్వాత అమరావతి రైతులు కలలో సాకారం, ప్రజలు అదృష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుతో నూతన ఉత్సాహంతో ఉన్న ప్రజలు పార్టీ శ్రేణులు మోడీ బహిరంగ సభకు ఉరకల వేసి ఉత్సాహంగా పాల్గొనడానికి ముందుకు వస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామలింగేశ్వరరావు ఎక్స్ ఎంపీపీ తాత నారాయణరావు జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సై షేక్ రవీద్ భాషాకి ఘన వీడ్కోలు

### మీ సేవలు చిరస్మరణీయం - జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఎలమంచిలి పట్టణ పోలీసు స్టేషన్లో అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న షేక్ రవీద్ భాష పదవీ విరమణ పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తరపున ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సహచరులు పాల్గొని ఆయన చేసిన విశేష సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ "38 సంవత్సరాల సుదీర్ఘ పోలీస్ సేవలో షేక్ రవీద్ భాష చూపిన అంకితభావం, నిబద్ధత, పట్టుదల పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచాయి. ప్రజలకు సేవ చేయడంలో మీరు చూపిన తపన ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. పదవీ విరమణ అనంతరం మీరు ఆరోగ్యంగా, కుటుంబంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాం. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్సై షేక్ రవీద్ భాష మాట్లాడుతూ ఇంత ఘనంగా వీడ్కోలు పలకడం, సేవలను గుర్తించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది అని,ఈ సంఘటన నా జీవితంలో మరపురాని ఘట్టంగా నిలిచిపోతుంది," అని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏవో ఏ.రామ కుమార్, సీఐలు లక్ష్మణమూర్తి, బెండి వెంకట్రావు, లక్ష్మీ మరియు ఎస్సై లు వెంకన్న, సురేష్ బాబు, విశ్వనాథం, శేషగిరిరావు, పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఎస్సై కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

### డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### భారతదేశం - భౌగోళిక స్వరూపాలు (10 వ తరగతి)

33. భాబర్ భూ స్వరూపం నుండి చిత్తడి నేలలు ఏర్పడతాయి. వీటిని 'టెరాయి' ప్రాంతం అంటారు.

34. భారతదేశ దీపకల్ప పీఠభూమి లో పురాతన స్పటికాకార, కఠినమైన అగ్ని శిలలు , రూపాంతర శిలలు ఉంటాయి.

35. భారతదేశ పీఠభూమి దక్షిణ అంచున కన్యాకుమారి ఉంది.

36. ద్వీపకల్ప పీఠభూమిలో మాళ్వా పీఠభూమి, దక్కన్ పీఠభూములను మధ్య ఉన్నత భూములుగా పేర్కొనవచ్చు.

37. నర్మదా నది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతాన్ని 'దక్కన్ పీఠభూమి 'అంటారు.

38. దక్కన్ పీఠభూమికి ఉత్తరం సరిహద్దుగా సాత్పురా పర్వతాలు ఉన్నాయి.

39. దక్కన్ పీఠభూమికి పశ్చిమ కనుమలు పశ్చిమ సరిహద్దుగా , తూర్పు కనుమలు తూర్పు సరిహద్దుగా , నీలగిరి పర్వతాలు దక్షిణ సరిహద్దుగా ఉన్నాయి.

40. తూర్పు కనుమల కంటే పడమటి కనుమల ఎత్తు ఎక్కువ.

41. దక్కన్ పీఠభూమి పడమటి నుంచి తూర్పుకి వాలి ఉంటుంది.

42.. పడమటి కనుమలు 1600 కిలోమీటర్ల పొడవున ఉంటాయి.

43. గూడలూరు వద్ద నీలగిరి పర్వతాలు పడమటి కనుమలను కలుస్తాయి . ఇవి 2000 మీటర్ల ఎత్తు వరకు ఉన్నాయి.

44. వేసవి విడిది ఊటీ ప్రాంతం ఉదక మండలమైన నీలగిరి పర్వతాలలో ఉంది.

45. నీలగిరి పర్వతాలలో ఎత్తైన శిఖరం దొడబెట్ట (2637 మీటర్లు) వుంది.

46.అనైముడి పళని (తమిళనాడు , కార్డమం (కేరళ) కొండలు, పడమటి కనుమలలో ఉన్నాయి.

47. దక్షిణ భారతదేశంలో అన్నామలై కొండల్లో ఎత్తైన శిఖరం – అనైముడి (2695 మీటర్లు).

48. ఉత్తరాన మహానది లోయ నుంచి దక్షిణాన నీలగిరి పర్వతాల వరకు తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి

49. తూర్పు కనుమలు విచ్ఛిన్న శ్రేణులు.

50. పశ్చిమ కనుమలలో పుట్టిన గోదావరి , కృష్ణ నదులు బంగాళాఖాతంలో కలుస్తాయి.

51. తూర్పు కనుమలు సగటు ఎత్తు– 900 మీటర్లు

52. తూర్పు కనుమలలో ఎత్తైన పర్వతం అరోమ కొండ చింతపల్లి (ఆంధ్ర ప్రదేశ్) దగ్గర ఉంది. దీని ఎత్తు 1680 మీటర్లు.

53. నల్లమల ,వెలిగొండ ,పాలకొండ, శేషాచలం వంటి కొండలు తూర్పు కనుమల్లో భాగాలు.

**డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి**
**విశాఖ సమాచారమ్ 9553574250**

### పంచాయతీరాజ్ వ్యవస్థ

1. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఏ తేదీన జరుపుకుంటారు?
ఎ) ఏప్రిల్ 20
బి) ఏప్రిల్ 24
సి) మే 1
డి) జూన్ 5
**జవాబు: బి**

2. పంచాయతీరాజ్ వ్యవస్థ స్థాపనను భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రస్తావిస్తుంది?
ఎ) ఆర్టికల్ 21
బి) ఆర్టికల్ 32
సి) డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లోని 40వ నిబంధన
డి) 73వ రాజ్యాంగ సవరణ
**జవాబు: సి**

3. 73వ రాజ్యాంగ సవరణ బిల్లు ఎప్పుడు పార్లమెంటులో ప్రవేశపెట్టబడింది?
ఎ) 1992 డిసెంబర్ 22
బి) 1993 ఏప్రిల్ 24
సి) 1991 సెప్టెంబర్ 16
డి) 2010 ఏప్రిల్ 24
**జవాబు: సి**

4. పంచాయతీరాజ్ వ్యవస్థలోని మూడవ స్థాయి ఏది?
ఎ) గ్రామ పంచాయతీ
బి) పంచాయతీ సమితి
సి) జిల్లా పరిషత్
డి) తాలూకా మండల కార్యాలయం
**జవాబు: సి**

5. పంచాయతీరాజ్ వ్యవస్థ లక్ష్యం ఏమిటి?
ఎ) నగరాల అభివృద్ధి
బి) గ్రామీణ ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కల్పించడం
సి) కేంద్రీకృత పరిపాలన
డి) విద్యా సంస్కరణలు
**జవాబు: బి**

6. 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తేదీ ఏది?
ఎ) 1992 డిసెంబర్ 22
బి) 1993 ఏప్రిల్ 20
సి) 1993 ఏప్రిల్ 24
డి) 2010 ఏప్రిల్ 24
**జవాబు: సి**

7. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని మొదటిసారిగా జరిపిన సంవత్సరం ఏది?
ఎ) 1993
బి) 2001
సి) 2010
డి) 2005
**జవాబు: సి**

8. పంచాయతీరాజ్ వ్యవస్థలో మిడిల్ స్థాయి ఏది?
ఎ) గ్రామ పంచాయతీ
బి) పంచాయతీ సమితి / మండల పరిషత్
సి) జిల్లా పరిషత్
డి) బ్లాక్ డెవలప్‌మెంట్ కౌన్సిల్
**జవాబు: బి**




# ప్లేఆఫ్స్‌నకు ఏ జట్టు ఎంతెంత దూరం?



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు మధ్య మ్యాచ్ జరిగింది. ఈ ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ఫలితంతో ప్లేఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక టీమ్‌ల వారీగా వాటి అవకాశాలను పరిశీలిస్తే..

**ప్రస్తుతానికి టాప్ 1గా ఆర్సీబీ**

పాయింట్ల పట్టికలో ఆర్సీబీ ప్రస్తుతానికి మొదటిస్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఖాతాలో ఇప్పటికే 14 పాయింట్లు ఉన్నాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ 7 మ్యాచుల్లో విజయం సాధించింది. ఇంకా మిగిలిఉన్న నాలుగు మ్యాచుల్లో రజత్ పటీదార్ సేన కేవలం రెండు మ్యాచ్‌లు గెలిస్తే చాలు టాప్ 4లో నిలుస్తుంది. తద్వారా ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం చేసుకుంటుంది

**ముంబయి ఇండియన్స్ ఇదే జోరు కొనసాగిస్తే..**

ముంబయి ఇండియన్స్ జట్టు తాను ఆడిన 10 మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. హార్దిక్ పాండ్య సారథ్యంలో జట్టు వరుసగా అయిదు మ్యాచుల్లో విజయకేతనం ఎగురవేసింది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో 3 విజయాలు సాధిస్తే టాప్ 4లో నిలుస్తుంది. రెండు విజయాలతోనూ ప్లేఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలు ముంబయి ముంగిట ఉన్నాయి.

**గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద కష్టమేం కాదు!**

గుజరాత్ టైటాన్స్ ఇప్పటివరకు ఆడిన 9మ్యాచుల్లో 6 విజయాలు సాధించింది. 12 పాయింట్లతో ప్రస్తుతానికి పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ టీమ్ ఇంకా 5 మ్యాచులు ఆడాల్సిఉంది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో జట్టు కనీసం రెండు మ్యాచుల్లో విజయం సాధించినా ప్లేఆఫ్స్‌నకు అవకాశాలుంటాయి. మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తే మాత్రం నేరుగా టాప్ 4లోకి దూసుకుపోతుంది.

**దిల్లీ క్యాపిటల్స్ పరాజయాల పరంపర ఆగితేనే..**

ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన దిల్లీ క్యాపిటల్స్ ) 6 మ్యాచుల్లో విజయం సాధించింది. కానీ గత 6 మ్యాచుల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటమి పాలైంది. అయినప్పటికీ అక్షర్‌పటేల్ సారథ్యంలోని దిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. వీరికి మరో నాలుగు మ్యాచులు ఉన్నాయి. వీటిలో కనీసం 2 గెలిస్తేనే ప్లేఆఫ్స్ రేసులో నిలుస్తారు.

**పంజాబ్ కింగ్స్.. కుదిరితే 3.. లేదంటే కనీసం 2**

పంజాబ్ కింగ్స్ ) 9 మ్యాచుల్లో 5 విజయాలు సాధించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్ వర్షార్పణం కారణంగా 11 పాయింట్లతో అయిదో స్థానంలో ఉంది. మరో 5 మ్యాచులు ఆడాల్సిఉంది. వీటిలో కనీసం మూడింట్లో విజయం సాధించాల్సి ఉంటుంది. రెండు విజయాలతోనూ టాప్ 4లో నిలిచే అవకాశాలను కొట్టిపారేయలేం.

**లఖ్‌నవూకు లక్ కలిసి రావాలంటే...!**

ఐపీఎల్ వేలంలో భారీ ధర పలికిన రిషభ్ పంత్... ఆటకు ఆ స్థాయిలో న్యాయం చేయలేకపోతున్నాడు. ఇప్పటివరకు లఖ్‌నవూ) 10 మ్యాచ్‌లు ఆడితే 5 మ్యాచుల్లో మాత్రమే విజయం సాధించింది. అయినా లఖ్‌నవూకు ద్వారాలైతే ఇంకా పూర్తిగా మూసుకుపోలేదు. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం మూడింట్లో అయినా విజయం సాధిస్తే టాప్4లో స్థానం దక్కించుకోవచ్చు.

**కోల్‘కథ’ మారాలంటే!**

అజింక్య రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్‌రైడర్స్ తాము ఆడిన 10 మ్యాచుల్లో కేవలం నాలుగింట్లో మాత్రమే విజయం సాధించింది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం మూడింట్లో అయినా తప్పక విజయం సాధిస్తేనే ప్లేఆఫ్స్‌నకు ఏమైనా అవకాశం ఉంటుంది.

**రాజస్థాన్‌కు స్థానం దక్కాలంటే...**

రాజస్థాన్ రాయల్స్ జట్టు తమకు మిగిలిన నాలుగు మ్యాచుల్లో విజయం సాధిస్తే మొత్తం 14 పాయింట్లకు చేరుకుంటుంది. ఈ పాయింట్లతో టాప్-4కు వెళ్లడం కష్టమే అయినా... ఇతర జట్ల ఫలితాల ఆధారంగా ప్లేఆఫ్స్‌నకు వెళ్లొచ్చు.

**హైదరాబాద్ అన్నింట్లోనూ గెలిస్తేనే!**


భారీ అంచనాలతో ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబా తన పేలవ ప్రదర్శనతో అభిమానులను నిరాశ పరిచింది. ఇంకా తమకు మిగిలిఉన్న అయిదు మ్యాచులకు అయిదింట్లోనూ వరుసగా విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కించుకోవచ్చు.

**ప్చ్.. చెన్నై సూపర్‌కింగ్స్!**

ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ ) కేవలం రెండింట్లో మాత్రమే విజయం సాధించింది. ఇంకా అయిదు మ్యాచులు మిగిలిఉన్నాయి. వీటన్నింటిలోనూ విజయం సాధించినా ప్లేఆఫ్స్‌నకు చేరడం దాదాపు అసాధ్యం. చెన్నై సూపర్‌కింగ్స్ టాప్ 4లో నిలవాలంటే నిజంగా ఏదైనా అద్భుతమే జరగాలి.

# చెంపదెబ్బ వివాదానికి తెర

**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్ , దిల్లీ క్యాపిటల్స్) మధ్య మ్యాచ్ జరిగింది. ఈ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన దిల్లీ 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో 14 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ %జ%) చేసిన ఓ పని వివాదానికి కారణమైంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పలువురు



నెటిజన్లు కుల్‌దీప్ యాదవ్‌పై మండిపడ్డారు. అతడి మీద చర్యలు తీసుకోవాలని బీసీసీఐని డిమాండ్ చేశారు.

ఇంతకీ ఏం జరిగిందంటే... మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్‌దీప్, రింకు సింగ్ మైదానంలో నవ్వుతూ మాట్లాడుకుంటు న్నారు. ఉన్నట్లుండి కుల్‌దీప్, రింకుసింగ్ చెంపపై ఒక దెబ్బ వేశాడు. మొదట రింకు సింగ్ సరదాగానే తీసుకున్నాడు. కానీ కుల్ దీప్ యాదవ్ మరోసారీ ఇలానే చేశాడు. దీంతో కోల్‌కతా బ్యాటర్ కాస్త ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. అయితే ఈ వివాదానికి దిల్లీ క్యాపిటల్స్ తెరదించింది. కుల్‌దీప్ యాదవ్, రింకు సింగ్ ఇద్దరూ హార్ట్ సింబల్స్‌తో ఫోజ్ ఇస్తున్న వారి వీడియోను షేర్ చేసింది. అలాగే ఆ వీడియోకు ‘ఓన్లీ ప్యార్’ అనే క్యాప్షన్ ఇచ్చింది.

# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు..: మౌనీరాయ్



**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు.

“నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు. ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు” అని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మౌనీరాయ్ ‘ది భూత్నీ’ ప్రచారంలో బిజీగా ఉన్నారు. సంజయ్‌దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సిద్ధాంత్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించారు. మే1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమని మౌనీ ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇందులోని స్టంట్స్ కోసం డూప్స్‌ను ఉపయోగించలేదని.. తానే స్వయంగా చేశానని చెప్పారు.

# ప్రభాస్‌కు జోడీగా క్రేజీ హీరోయిన్‌ను తీసుకొస్తున్న మూవీ టీమ్.. మాస్టర్ ప్లాన్ అదిరిందిగా!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్( అన్ని భారీ ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆయన చివరగా ‘సలార్’ మూవీతో హిట్ అందుకున్నారు. ఇప్పుడు అన్ని చిత్రాలకు సీక్వెల్స్ రాబోతున్నాయి. సలార్-2, కల్కి-2), ఫౌజి, ది రాజా సాబ్, వంటి సినిమాల్లో నటిస్తున్న ప్రభాస్ సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉంటున్నారు. వీటితో పాటు ఆయన హిట్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో కూడా ఓ మూవీ చేయనున్నట్లు టాక్. మైథలాజికల్ చిత్రంగా రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ఈ చిత్రం కోసం ప్రశాంత వర్మ ఓ క్రేజీ హీరోయిన్‌ను సంప్రదించారట.

డేట్స్ అడ్జస్ట్ చేసుకుని ప్రభాస్‌కు జోడీగా నటించాలని చెప్పినట్లు సమాచారం. అయితే ఆమె ఎవరో కాదు టాలీవుడ్ యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే(). ఈ అమ్మడు రవితేజ సరసన నటించిన ‘మిస్టర్ బచ్చన్’ మూవీతో ఇండస్ట్రీకి వచ్చింది. అయితే ఈ సినిమా విడుదలై డిజాస్టర్ అయినప్పటికీ అమ్మడు నటనకు ప్రేక్షకుల ఫిదా అయిపోయారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ అయిపోయింది. ఆమె రామ్ పోతినేని రాపో-22, విజయ్ దేవరకొండతో ‘కింగ్‌డమ్’ వంటి చిత్రాల్లో నటిస్తోంది. ఇక ఇప్పుడు ప్రభాస్ సినిమాలోనూ నటించనుందనే చర్చలు మొదలయ్యాయి. అయితే రాపో షూట్ పూర్తి కావస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కింగ్‌డమ్ కూడా సగానికి పైగానే అయిపోయినట్లు టాక్. కాబట్టి భాగ్రశ్రీ ప్రభాస్‌కు జోడీగా నటించేందుకు కచ్చితంగా ఒప్పుకుంటుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# మే 2 మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి : జిల్లా అధ్యక్షులు బత్తుల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అమరావతిని 2.0 శ్రీకారం చుట్టిందని, 65 వేల కోట్లుతో 217 స్క్వేర్ కిలోమీటర్లతో 8352 స్క్వేర్ కిలోమీటర్ల అమరావతి రూపుదిద్దుకోబోతుందని, అమరావతి రాజధాని ప్రపంచంలో తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించి ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు బుధవారం అనకాపల్లి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మే నెల 2 వ తేదీన భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొనే భారీ బహిరంగ సభను అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తాతయ్య బాబు పిలుపునిచ్చారు. వైసిపి అమరావతి పై దుష్ప్రచారాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధికి నిరోధకుడైన జగన్ రెడ్డి ఈ రాష్ట్ర నాశనాన్ని కోరుకుంటున్నారని, అభివృద్ధి కి సహకరించడం లేదని, మన రాష్ట్రానికి పెట్టిన శని అని తాతయ్య బాబు అన్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టవలసిన అవసరం లేదని, కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు, నాబార్డు సహకారంతో నిర్మించుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ అధీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీతో సహా చెల్లించవచ్చని మిగిలిన డబ్బును 175 నియోజకవర్గాలలో అభివృద్ధికి వినియోగించుకోవచ్చు, రాజధానిలో నిర్మాణాలన్నీ కూడా పోగా రెండు లక్షల కోట్ల పైబడి విలువైన మిగులు భూములు అమరావతి లోనే ఉన్నాయని,10 సంవత్సరాల తర్వాత సైబరాబాద్ లో పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరా 50 కోట్లకు పైగా పెరుగుతుందని తాతయ్య బాబు అన్నారు. ప్రగతి పదంలో నడుస్తున్న రాష్ట్రాన్ని చూసి ఓర్వలేక తన సొంత మీడియాతో అసత్య ప్రచారాలు అవాకులు చవాకలతో జగన్ రెడ్డి అట్టుడికి పోతున్నాడని, ఏదో విధంగా అమరావతికి ఆటంకం కలిగించాలని, నాశనం చేయాలని తన సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్, ఫేడ్ వర్కర్ నిత్యం విష ప్రచారాలు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాడని, ఇటువంటి వ్యక్తి రాష్ట్రానికి అవసరమా అని తాతయ్య బాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చి కూర రాము సిదిరెడ్డి శ్రీనివాసరావు మాదంశెట్టి నీలబాబు కర్రి బాబీ తలారి కాశీ నాయుడు మొల్లి రమణ కాంద్రేగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం దుర్ఘటన చాలా దురదృష్టకరం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** సింహాచలం కొండపైన చందనోత్సవం వేడుకలో గోడ కూలి 8మంది భక్తులు మృతి చెందడం చాలా దురదృష్టకరం అని అనకాపల్లి జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పేర్కొన్నారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనల మేరకు అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సంతాపం తెలియజేశారు.కూటమి ప్రభుత్వం తరపున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినా కూడా అనుకోని విధంగా అకాల వర్షం, ఇటీవల నిర్మాణం చేసిన గోడ మీద ఒక్కసారిగా కుప్పకూలి భక్తులపై పడి మృతి చెందడం బాధాకరమని అన్నారు. రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా,అలాగే దాని పైన



భారీ టెంట్లు వేయడం పట్ల ఈ ఘటన జరిగిందని అధికారులు పేర్కొన్నారని అన్నారు.తక్షణమే ప్రభుత్వం ఈ దుర్ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని,తద్వారా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ దుర్ఘటనలో మరణించిన వారికి అనకాపల్లి జనసేన పార్టీ తరపున నివాళులు అర్పించారు.

# మహిళలు పాలకులుగా ఉన్న దేశాల్లో మానవ అభివృద్ధి అధికంగా వుంది : ఆచార్య కెఎస్.చలం

## “నవ జీవన వైతాళికులు “పుస్తక ఆవిష్కరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మహిళలు అధికారంలో ఉన్న దేశాలలో మానవాభివృద్ధి సూచిక ఇతర దేశాల కంటే పైనే ఉందని యుపిఎస్సి పూర్వ చైర్మన్ ఆచార్య కె.ఎస్.చలం తెలిపారు.

దీన్నిబట్టి పాలకులుగా పురుషులు కంటే మహిళలు బాగా రాణిస్తున్నారని అర్థమవుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, శాంతి వసంతాలు రచయిత్రి రాజమ్ కృష్ణన్ రచించిన “నవ జీవన వైతాళికులు” పుస్తకావిష్కరణ సభ విశాఖ పౌర గ్రంథాలయంలో జరిగింది.

ముఖ్యఅతిథి ఆచార్య కె.ఎస్.చలం పుస్తకావిష్కరణ చేసారు .అనంతరం ఆయన ప్రసంగిస్తూ సోషలిస్ట్ దేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారన్నారు. మార్క్సిజం స్త్రీ,పురుష సమానత్వం అని ప్రవచించడమే కాకుండా కచ్చితంగా పాటిస్తున్నారు అన్నారు. 1980 దశకంలో కమ్యూనిస్టు దేశంగా పోలాండ్ ఉన్నప్పుడు ఆ దేశంలో చదువుకునేందుకు వెళ్ళిన సమయంలో అక్కడ స్త్రీ ,పురుషులు ఒకే హాస్టల్ ఉండేదని గుర్తు చేశారు.

దీనివల్ల మనకి తెలిసిందేంటంటే స్త్రీ పురుషుల్లో సమానత్వం అప్పటి నుంచే ఉండేదని అర్థమవుతుంది అన్నారు .

మహిళలు పోరాడేది అస్తిత్వం కోసం కాదని వివక్షకు వ్యతిరేకంగానని గుర్తు చేశారు. పురుషుల ఎదుగుదల, వారి విజయాల్లో ఇద్దరు మహిళలు పాత్ర ఉంటుందన్నారు వారు తల్లి భార్య అని తెలిపారు.

బసు పోతన ఆహ్వానం పలికగా, సభాధ్యక్షులుగా ఉప్పల అప్పలరాజు స్వాగతోపన్యాసం చేసారు. ప్రముఖ సాహితీవేత్త నాటకకర్త పొలిమేర శెట్టి ఫ్రాన్సిస్ శ్రీ శ్రీ జయభేరి కవితను వినిపించారు.అరసం 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యస్. హనుమంతరావు అరసం చరిత్రను వినిపించారు.

పుస్తక రచయితకు అభినందనలు. ప్రముఖ విమర్శకులు ఆచార్య చందు సుబ్బారావు మాట్లాడుతూ కవితా శైలిని విశ్లేషించారు.

పుస్తక సమీక్ష చేస్తూ డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ దివంగత రాజమ్మ కృష్ణన్ అనుభవాలు, అభిప్రాయాలుతో పాటు గొప్ప అంశాలు ఇందులో ఉన్నాయన్నారు.

కె.సుధ అసిస్టెంట్ ప్రొఫెసర్, మాట్లాడుతూ, రాజమ్ కృష్ణన్ రష్యా లో విహరించి, తమ ఆలోచనలను పొందు పరిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల వేదిక కార్యకర్త పోలిశెట్టి రామకృష్ణ, ప్రముఖ కథారచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి.వి.సూర్యారావు, అడపా రామకృష్ణ అధ్యక్షులు విశాఖ రచయితల సంఘం ప్రముఖ రచ నీతు ృయిత బండి సత్యనారాయణ కథారచయిత మేడా మస్తాన్ రెడ్డి,పద్యకవి సిహెచ్ చిన సూర్యనారాయణ, రాధారాణి, పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విద్యా సంస్థల చైర్మన్ మల్లిడి శేషవేణికి గౌరవ డాక్టరేట్

**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** విద్యా రంగంలో అపూర్వ సేవలందించినందుకు రాయవరం వీఎస్ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ చైర్మన్ డాక్టర్ మల్లిడి శేషవేణి కి గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. అమెరికన్ మెరిట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.డాక్టర్ శేషవేణి వివాహానికి ముందు ఎస్ఎస్‌సీ వరకు మాత్రమే చదువుకున్నప్పటికీ, పెళ్లి తర్వాత విద్యాపట్ల ఆసక్తిని కొనసాగిస్తూ డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. ఆమె జీవిత ప్రయాణం అనేకమంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

వీఎస్ఆర్ రూరల్ డిగ్రీ కాలేజీ చైర్మన్‌గా ఆమె తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో విశేష కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ వంటి కార్యక్రమాలను నిర్వహించి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

ఈ గౌరవాన్ని స్వీకరించిన సందర్భంగా డాక్టర్ శేషవేణి మాట్లాడుతూ “ఈ గౌరవం నాకు రావడం కాదు. దీని వెనుక అసలైన శక్తి నా భర్త డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి . ఆయన అండదండలతోనే ఈ స్థాయికి చేరుకోగలిగాను. ఈ గౌరవం నాకు



మరింత బాధ్యతను గుర్తు చేసారు. గ్రామీణ విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యా అవకాశాలను అందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను” అని అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ “స్త్రీలకు విద్య చాలా అవసరం. పెళ్లి అనేది విద్యాభివృద్ధికి ఆటంకం కాదు. డాక్టర్ మల్లిడి శేషవేణి దీన్ని తన జీవితంలో నిరూపించారు” అని ప్రశంసించారు.

ఈ గౌరవ వార్త తెలియగానే విజ్ఞాన విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆమెను హర్షాతిరేకాలతో అభినందించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com